# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

సోమవారం - 30 - మార్చి - 2026 : పేజీలు 12


## సమాచార హక్కుతో సామాజిక న్యాయం వైపు అడుగులు

➲ (ఆర్టీఐ) ఫైట్‌ఫర్ సోషియల్ జస్టిస్ ➲ సంస్థకు విజయవంతంగా సంవత్సరం పూర్తి



**అనంతపురం మార్చి 29 మనంన్యూస్ :** చిత్తూరు జిల్లా బంగారు పాళ్యం పట్టణంలో (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ వ్యవస్థాపకులు పొన్నా రవి కుమార్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జన్నావుల సురేంద్ర

మిగతా 2లో

# అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి

పెనుకొండ అభివృద్ధిలో అహుడా మార్క్, 292 ఫ్లాట్లతో మెగా ఎన్టీఆర్ ఎంఐజీ లేఅవుట్



**పెనుకొండ మార్చి 29 మనం న్యూస్ :** పెనుకొండ మెడికల్ కళాశాల సమీపంలో 27 ఎకరాల్లో అహుడా ఎన్టీఆర్ స్మార్ట్ టౌన్షిప్ ఏర్పాటు చేయబడుతోందన్నారు. రూ.16.6 కోట్ల వ్యయంతో లేఅవుట్ అభివృద్ధి పనులు చేపట్టి గృహ అవకాశాలను విస్తరించనున్నామని మధ్య తరగతి కుటుంబాలకు అందుబాటు ధరల్లో ఫ్లాట్లు అందించడమే లక్ష్యంగా ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే దిశగా ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగుతోందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,

మిగతా 2లో

పెనుకొండలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. అహుడా ఆధ్వర్యంలో 292 ఫ్లాట్లతో మెగా ఎన్టీఆర్ ఎంఐజి లేఅవుట్ ఏర్పాటు చేయడం ప్రాంతీయ అభివృద్ధికి కొత్త ఊపునిస్తోంది.ఈ లేఅవుట్‌లో విశాలమైన రోడ్లు, సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థ, పటిష్టమైన డ్రైనేజీ, నిరంతర విద్యుత్ సరఫరా, ఎద్దడి లేని తాగునీటి సదుపాయం వంటి అన్ని మౌలిక వసతులు కల్పించబడుతున్నాయి. అదనంగా పచ్చటి వాతావరణంలో ఉద్యానవనాలు ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మతో కలిసి అహుడా చైర్మన్ టి.సి.వరుణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సూచనల మేరకు పెనుకొండ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు.



### ఎన్టీఆర్ వేసిన పునాది...

# శాశ్వతంగా ఉంటుంది





- ✦ టిడిపి ఆవిర్భావ దినోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- ✦ రాప్తాడులో ఘనంగా 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- ✦ సీనియర్ నాయకులను సన్మానించిన ఎమ్మెల్యే సునీత
- ✦ సైనికుల్లాంటి కార్యకర్తల వల్లనే పార్టీ నిలబడిందన్న సునీత
- ✦ ఆరోజు చంద్రబాబుని అవమానించిన తీరును ఎవరు మర్చిపోలేం
- ✦ ఆ కసితోనే 164 స్థానాలు సాధించామన్న ఎమ్మెల్యే సునీత

**రాప్తాడు, మార్చి 29, మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ అన్నది పెద్దాయన ఎన్టీఆర్ వేసిన పునాది అని.. ఇది ఎప్పటికీ శాశ్వతంగా ఉంటుందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత పార్టీ జెండా ఎగురవేశారు. 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 44 కేజీల కేక్ ను కట్ చేసి.. పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే సునీత శుభాకాంక్షలు తెలియజేశారు. 1983 నుంచి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న సీనియర్ నాయకులకు, అలాగే ప్రస్తుతం కీలకంగా ఉన్న పార్టీ నాయకులు 40 మందికి రాప్తాడు సమావేశంలో ఘనంగా సన్మానం చేశారు. తక్కిన 5 మండలాలు నియో జకవర్గంలో ఉన్న గ్రామాలలో మొత్తం 5వందల మంది వరకు నాయకులకు శాలువాలు, పూల మాలలతో సత్కరించారు. ఆ తర్వాత పార్టీ కోసం తమవంతుగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి 44ఏళ్లైనా ఇంత బలంగా

మిగతా 2లో

## ఘనంగా తెలుగుదేశంపార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఎమ్మెల్యే టిడిపి జిల్లా అధ్యక్షుడు ఎం ఎస్ రాజు

**మడకశిర,మార్చి 29,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో కలిసి ఎన్టీఆర్ సర్కిల్‌లో పసుపు జెండాను ఎగురవేసి, తెలుగింటి ఆరాధ్య దైవంస్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ సమాజమే దేవాలయం అన్న ఎన్టీఆర్ వారి ఆశయం కోసం అమరావతిని శాశ్వత రాజధానిగా నిలబెట్టిన విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి దార్శనికత మరచిపోలేనిదన్నారు. కార్యకర్తలకు కొండంత అండగా నిలుస్తున్న యువనేత, మంత్రి నరలోకేష్ వారి తెగువ ఈ మూడింటి కలయికే నేటి తిరుగులేని మన తెలుగుదేశంపార్టీ నన్నారు.గౌరవ నాయకత్వ ఆదేశాల మేరకు

మిగతా 2లో





## మడకశిర (శివాపురం)లో ఆపరేషన్ వజ్ర ప్రహార్

▪ మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

▪ కార్డన్ సర్చ్‌లో భాగంగా విస్తృత తనిఖీలు ▪ పెనుకొండ డిఎస్‌పి నరసింగప్ప



**మడకశిర,మార్చి 29, మనంన్యూస్:** మడకశిర పట్టణం లోని పావగడ రోడ్డులోగల శివాపురం ప్రాంతంలో ఆపరేషన్ వజ్ర ప్రహర్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం కార్డన్ సర్చ్ కార్యక్రమం నిర్వహించినట్లు పెనుకొండ డి ఎస్ పి యు నరసింగప్పతెలిపారు.శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్ ఆదేశాలమేరకు శివాపురంలో కార్డన్ సర్చ్ లో భాగంగా అనుమానం ఉన్న ప్రాంతాలను అంగళ్ళను,పలు ఇళ్లనుపోలీసులుతనిఖీలుచేస్తూ క్షుణ్ణంగాపరిసలించారు.అనంతరం గ్రామ సభలో డిఎస్పీ మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల వచ్చే సమస్యలు పట్ల అయన యువతను హెచ్చరించారు.అదేవిదంగా కర్ణాటక మద్యం అమ్మకాలు నేరమ న్నారు. బాల్య వివాహాలు చేయరాదని, బాల్యవివాహాలుచేస్తేజరిగే ప్రమాదాలుతదితర అంశాలు పట్ల అయన స్పష్టంగా వివరించారు. మోటార్ సైకిల్ మీద వెళ్ళేటప్పుడు

మిగతా 2లో

## అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో అహుడా అభివృద్ధి పనులు మరింత వేగవంతమయ్యాయని తెలిపారు. శిలాఫలక ఆవిష్కరణ సందర్భంగా అహుడా చైర్మన్ టి.సి. వరుణ్ అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొని మంత్రి సవితకి, చైర్మన్ వరుణ్ కి ఘన స్వాగతం పలికారు.



## ఘనంగా తెలుగుదేశంపార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పార్టీ ఆవిర్భావం నుండి వెన్నంటి ఉన్న సీనియర్ నాయకులను, పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న 15 మంది ఉత్తమ కార్యకర్తలను క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్‌లను ఈ సందర్భంగా ఆత్మీయంగా సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ బోర్డు సభ్యులు శ్రీనివాస్మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీ నారాయణ, టిడిపి మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## మడకశిర (శివాపురం)లో ఆపరేషన్ వజ్ర ప్రహార్

తప్ప కుండా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలను తుచా తప్పకుండా పాటించాలన్నారు. దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు లాంటి వివిధ అంశాల పై డిఎస్పీ ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత మత్తు పదార్థాలు జోలికి వెళ్లకుండా ఉండాలని దీనికోసం తల్లీ తండ్రులు తమ పిల్లలు పట్ల ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం, ప్రోత్సాహించడం చేస్తుంటే వెంటనే పక్కా సమాచారంతో పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిందిగా అయన పలు సూచనలు, సలహాలునిచ్చారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఆపరేషన్ వజ్ర ప్రహార్ కార్యక్రమం విజయవంతం చేసేశీదుకు ప్రతి ఒక్కరు తమవంతు బాధ్యతగాకృషి చేయాల్సిందిగా డి ఎస్పీ నరసింగప్ప కోరారు. పక్కా రికార్డులు చూపించని 40 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలను స్వాధీనం చేసు కోవడం జరిగిందన్నారు. వీటికి సంబంధిన పక్కా రికార్డులు సమర్పించినచో వాహనాలను వాహన యజమానులకు తిరిగి అప్పగించనున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మడకశిర అర్బన్‌సీఐ సుబ్రహ్మణ్యం, రూరల్ సీఐ రాజ్ కుమార్ ఎస్ఐలు, రాజ్ కుల్లాయప్ప, వలీ బాషా, శోభరాణి, గౌతమి, 30 మంది పోలీసు సిబ్బంది శివాపురం గ్రామస్తులు, మహిళలు, యువకులు, ప్రజలు పల్గిన్నారు.



# ఎన్టీఆర్ వేసిన పునాది.. శాశ్వతంగా ఉంటుంది

ఉందంటే..దానికి కారణంఎన్టీఆర్ వేసిన పునాది వలనేనన్నారు. ప్రజలందరికీ మూడు పూటలా భోజనం ఉండాలన్న ఉద్దేశంతో రెండు రూపాయల కిలో బియ్యాన్ని ప్రవేశపెట్టారన్నారు. పింఛన్ పథకాన్ని కూడా మొదట తీసుకొచ్చింది ఎన్టీఆర్ అన్నారు. ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించారన్నారు. ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా చట్టసభలకు పంపించారన్నారు. ఆరోజు పెనుకొండకు చెందిన రామచంద్రారెడ్డికి 18 శాఖలతో మంత్రిగా ఇచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. పరిటాల రవీంద్రను రాజకీయాల్లోకి తీసుకువచ్చింది కూడా ఎన్టీఆర్ అని తెలిపారు. ఆరోజు పరిటాల రవి నిలబడ్డా.. ఈరోజు నేను నిలబడ్డా అది ఒక తెలుగు దేశం పార్టీ వలనేనన్నారు. ఎన్టీఆర్ తర్వాత పార్టీని తన భుజస్కందాల మీద వేసుకొని ఎత్తిన జెండా కింద పెట్టకుండా మోసిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంతో దుర్మార్గంగా రాష్ట్రాన్ని విభజిస్తే.. ఆ కష్టాలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు భరించారన్నారు. రాష్ట్రం విడిపోయి కష్టాల్లో ఉన్నప్పుడు ఒకవైపు కూర్చోవడానికి కుర్చీలు లేని సమయం నుంచి రాష్ట్రాన్ని ముందుకు నడిపించారన్నారు. మెల్లగా కొత్త రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మొదలు పెడితే.. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన సైకో జగన్ రెడ్డి మూడు రాజధానులు అంటూ రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారన్నారు. అసెంబ్లీలో ఆరోజు ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ ను అవమానించిన తీరు నేటికీ మరువలేమన్నారు. నిన్నటి రోజు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో వాటి గురించి చెప్తుంటే కన్నీళ్లు వచ్చాయన్నారు. రాష్ట్రంలో పిల్లలు కూడా మీ రాజధాని ఏది అంటే చెప్పుకోలేని పరిస్థితికి దిగజారిందన్నారు. అందుకే ప్రజలంతా ఎంతో కోపంతో 164 సీట్లతో కూటమికి అధికారంఇచ్చారన్నారు. ఇప్పుడు తాజాగా మరోసారి అసెంబ్లీలో అమరావతిపై తీర్మానం ప్రవేశపెట్టి.. ఎవరు కదిలించలేని విధంగా చేశారన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తున్న నాయకుడు నారా లోకేష్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అప్పుడు ఇప్పుడు ఈ స్థాయిలో ఉందంటే అది కార్యకర్తల కష్టం వల్లేనన్నారు. ఆ కష్టాన్ని తాను ఎప్పటికీ మరువలేనని.. రానున్న రోజుల్లో మరింత బలంగా పార్టీని మార్చేలా పని చేయాలని పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే సునీత సూచించారు. అనంతరం సీనియర్ నాయకులకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు..

# సమాచార హక్కుతో సామాజిక న్యాయం వైపు అడుగులు

ఆద్వర్యంలో (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యాలయం ఏర్పాటుతో పాటు సంస్థ యొక్క మొదటి వార్షికోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ సమాజంలో పారదర్శకత, బాధ్యతాయుత పాలన మరియు సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా ఏర్పడిన (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ సంస్థ తన స్థాపనకు నేటితో విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకుంది. గ్రామ స్థాయి నుండి ప్రజలకు సమాచార హక్కు చట్టం-2005 గురించి అవగాహన కల్పించడం అనే ప్రధాన ఉద్దేశ్యంతో ప్రారంభమైన ఈ సంస్థ, తక్కువ కాలంలోనే ప్రజల మన్ననలు పొందుతూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. సాధారణంగా ఎన్నో సంస్థలు ఉన్నప్పటికీ, ఈ సంస్థకు ప్రత్యేకత ఏమిటంటే ఇందులోని ప్రతి సభ్యుడు "ఇది నా సంస్థ" అనే బాధ్యతతో పనిచేయడం. ఈ సమిష్టి భావనతో సంస్థ వేగంగా ముందుకు సాగుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తోంది. కుల, మత భేదాలకు అతీతంగా అసమానతలు లేని సమాజం అనే నినాదంతో ఈ సంస్థ తన కార్యకలాపాలను కొనసాగిస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చాలా మందికి సమాచార హక్కు చట్టం గురించి అవగాహన లేకపోవడం గమనించిన సంస్థ, విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగిస్తోంది. ఇప్పటి వరకు నిర్వహించిన కార్యక్రమాల ద్వారా ప్రజలు తమ హక్కులను తెలుసుకొని, ప్రభుత్వ కార్యాలయాలలో సమాచారాన్ని సులభంగా పొందే దిశగా ముందడుగు వేస్తున్నారు. అంతేకాకుండా, ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల్లో పారదర్శకత పెరగడం, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయడం కోసం సంస్థనిరంతరం కృషి చేస్తోంది. అవినీతి రహిత సమాజం నిర్మాణం లక్ష్యంగా, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం "(ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్" సంస్థ తన సేవలను మరింత విస్తరించడానికి సంకల్పంతో ముందుకు సాగుతోంది. భవిష్యత్తులో మరిన్ని గ్రామాలు, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రతి పౌరుడికి సమాచార హక్కు చట్టంపై స్పష్టమైన అవగాహన కల్పించడమే తమముఖ్యలక్ష్యమనిసంస్థప్రతినిధులుతెలిపారు. ఈ కార్యక్రమంలో (ఆర్టీఐ) ఫైట్ ఫర్ సోషియల్ జస్టిస్ రాయలసీమ అధ్యక్షులు కురుగుంట గోవిందు, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ మూర్తి, అనంతపురం జిల్లాఅధ్యక్షుడు మంజునాథ, అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు ఆదినారాయణ, పూతలపట్టు నియోజకవర్గం అధ్యక్షులు వెంకటరమణ, బంగారుపాళ్యం మండల కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటం పల్లిలో పేకాట స్థావరం పోలీసులు దాడి

**కుందుర్పి మార్చి, 29,మనంన్యూస్ :** మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని యన్, వెంకటంపల్లి గ్రామ శివార్లలో పేకాట ఆడుతున్న వారిపైన కుందుర్పి మండల ఎస్సై జి, మహేష్ నేతృత్వంలో పోలీసులు దాడి చేసినట్లు పోలీసులు ఆదివారం తెలిపారు. ఈ దాడి ఘటనలో ముగ్గురు వ్యక్తులు పట్టుబడగా, మరికొంత మంది పారిపోయారు అని పేర్కొన్నారు. పేకాట స్థావరంలో పట్టుబడిన వ్యక్తుల పేకటా రాయుళ్లు నుండి రూ. 9950 లును నగదును స్వాధీనం చేసుకున్నారు., పేకాట రాయుళ్లు పైన కేసు నమోదు చేసినట్టు యస్,ఐ, మహేష్ విలేకరులకు సమాచారం తెలిపారు




# ఘనంగా టిడిపి.పార్టీ 44వఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**అమడగూరు మార్చి 29( మనం న్యూస్):** మండల కేంద్రంలోని. బస్టాండ్ ప్రాంతంలోని మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు, విగ్రహం దగ్గర తెలుగుదేశం పార్టీ కన్వీనర్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 1982వ సంవత్సరం మార్చి నెల, 29వ తేదీన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు సర్పంచులు డీలర్లు పాల్గొని తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి రైతు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మరియు ఏపీయూ ఎఫ్ఐడిసి రాష్ట్ర సభ్యులు కాలె నాయక్ మాట్లాడతూ ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన ఆంధ్రుల హృదయంలో ప్రతి ఆడపడుచుకు అన్నగా గుర్తుంది పోయే విధంగా అందరి మనసులు పొందిన మన మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలకే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి మన ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు అదృష్టంగా భావించాలని ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రాష్ట్ర బడుగు బలహీన వర్గాల కులాలకు ఎనలేని సంక్షేమ పథకాలు రాజకీయ రంగాలలో మంచి గుర్తింపు ఇచ్చి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి చిరస్థాయిగా వారి మనసులో నిలబడిపోయారని అలాంటి మహానుభావులు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో చేతులు కలిపి ఆంధ్రప్రదేశ్ నవ్యాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దాలని ముఖ్య ఉద్దేశంతో ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిరంతరం కృషి చేసి ప్రపంచవ్యాప్తంగా ఆంధ్రప్రదేశను సస్యశ్యామలంగా



ఉంచాలని వారి ఆదేశాల మేరకు పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి మాజీ ముఖ్యమంత్రివర్యులు పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పల్లె రఘునాథరెడ్డి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఉంటున్న అలాంటి కుటుంబానికి మనం జీవితాంతం వారి వెంటే ఉండి వారి అడుగుజాడల్లో నడుచుకోవాలని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మండల కన్వీనర్ సొసైటీ అధ్యక్షుడు, గోపాల్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి ఏపీయూ ఎఫ్ ఐ డి సి రాష్ట్ర డైరెక్టర్, కలే నాయక్, డీలర్ గాయత్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి సోము, సర్పంచ్ షబ్బీర్, సర్వేయర్ సురేంద్ర, టైలర్ రామాంజులు , దొడ్డం నరసింహమూర్తి, డీలర్ బాలకృష్ణ, హనుమంత్ రెడ్డి, దొడ్డమ్ అశోక్ భజంత్రీ, మూర్తి, సోము వెంకట్ రెడ్డి రాజారెడ్డి రమణారెడ్డి శ్రీనివాసులు నారాయణ శ్రీరాములు శ్రీరాములు ఏ ఆంజనేయులు ఏ గంగాధర తెలుగు యువత, కృష్ణారెడ్డి, వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు దొనకొండ రమణప్ప ఎస్ఎస్సి అధ్యక్షుడు చంద్రశేఖర్, తదితర మండల పార్టీ నాయకులు సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా అగళిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

– జడ్పీటీసీ ఉమేష్ ఆచారి



**అగళి,మార్చి 29,మనంన్యూస్:** మండల కేంద్రమైన అగళిలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు అగళి జడ్పీటీసీ ఉమేష్ ఆచారి తెలిపారు.మండల కేంద్రమైన అగళిలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఆదివారం తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ విగ్రహంనకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.కేక్ కట్ చేసి టిడిపి శ్రేణులకు, ప్రజలకు స్వీట్స్ పంచిపెట్టారు.జడ్పీటీసీతో పాటు సింగల్ విండో అధ్యక్షుడు దొక్కలపల్లి కుమార్ స్వామి,టిడిపిమండల కన్వీనర్ మధుడి తిప్పేస్వామి తదితరులుమాట్లాడుతూనందమూరితారక రామా రావు పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి తెలుగువారి ఆత్మ గౌరవంను దేశ,ప్రపంచ దేశాలకే చాటి చెప్పిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందన్నారు.అదే బాటలో సిఎం చంద్రబాబు ఏపీని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. అదేవిదంగా పసుపు సైన్యంనకు నేను ఉన్నానని యువ నేత రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అండగా నిలిచి టిడిపిని మరింత బలోపేతానికి తన వంతు బాధ్యతగా పాటుపడుతున్నరన్నారు.తెలుగుప్రజల ఆత్మ గౌరవంను కాపాడుతున్న తెలుగుదేశం పార్టీ జెండా ప్రతివక్కరికి రక్షణ కవచంగా నిలుస్తుందని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అగళి టిడిపి మండల మాజీ కన్వీనర్ రవి కుమార్ ఆచారి,క్లస్టర్ కోకన్వీనర్,మార్కెట్యార్డ్ డైరెక్టర్ కెంచప్పయాదవ్, తదితరులు,నాయకులు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండులో దివ్యాంగులకు ర్యాంపు ఏర్పాటు



**కదిరి రూరల్ మార్చి 29 మనం న్యూస్ :** కదిరి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు దివ్యాంగులకు ప్రత్యేక ర్యాంపు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ మైనుద్దీన్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కొరకు ఈనెల18.నుండి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం నకు అనుమతి ఇవ్వడంతో రోజు వందల మంది దివ్యాంగులు ఆర్టీసీబస్టాండుకువిచ్చేసి,ప్రయాణంచేస్తున్నారు. ఆర్టీసీ బస్టాండులో డిఎం ఆఫీసుకు రోజు వచ్చే దివ్యాంగులతో పాటు పదవీ విరమణ పొందిన ఆర్టీసి విశ్రాంత ఉద్యోగులకు బస్టాండు ఎం ట్రన్స్‌లో మెట్లనుఎక్కే బాధవుండేది. ఈ విషయాన్ని గమ నించిన ఇన్–చార్జి డిపో మేనేజర్ డి.రామక్రిష్ణ మెట్ల నందు వాలు వంతెన ఏర్పాటుచేసి, ఆదివారం దివ్యాం గులనునడిపించి, ప్రారంభించినారు.డిపో మేనేజరు బి.మైనోద్దీన్ సహాయ, సహకారములతోఈసౌకర్యముకల్పించడంతోకదిరి డిపోఆర్టీసీ విశ్రాంతి ఉద్యో గులుహరిమోహన్,బాష, సురేంద్రరెడ్డి, నరశింగ రావు, ఓబులేసు, రామ్మోహన్ రెడ్డి ఇన్–చార్జి డిపో మేనేజరు రామక్రిష్ణ కు ధన్యవాదములు తెలిపారు.

# ఘనంగా నీలకంఠాపురంలో బ్రహ్మ రథోత్సవం

– భక్తులను ఎంతగానో ఆకట్టుకున్న ఉట్లమాను మహోత్సవం



**మడకశిర,మార్చి 29,మనంన్యూస్:** నీలకంఠాపురంలో బ్రహ్మరథోత్సవం ను ఘనంగా నిర్వహించారు.శ్రీరామ నవమి వేడుకల మహోత్సవంలో భాగంగా మూడవ రోజైన ఆదివారం ఉదయం దేవస్థానములలో అన్ని దేవుళ్ళకు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు.మహా మంగళ హారతినిచ్చి,తీర్థ ప్రసాదం వితరణ చేసారు.గంగుల వాయిపాళ్యం, గోవిందాపురం పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాల దేవస్థానములు నుండి తీసుకొచ్చిన కళశములకు యాగశాలలో అవాహనం పూజ, పూర్ణహుతిగావించారు.పూర్ణకుంభంతో రాజవీధిలో ఉత్తర ఉత్తర ద్వారశీ నుండి పంచముఖి శ్రీ ఆంజ నేయ స్వామి దేవాలయం వరకు బ్రహ్మ రథోత్సవంను భక్తి శ్రద్దలతో అంగరంగా వైభవంగా చేపట్టారు.అతి సుందరంగా అలంకరణ చేసిన రథోత్సవంలో సీత రామ,లక్ష్మణ,కోదశీడరామ స్వామిలు భక్తులకు దర్శన మిచ్చారు. అదేవిదంగా వీరగాసి ప్రదర్శన,బొమ్మల వేశష ధారణాలతో నృత్య ప్రదర్శన,గొరవయ్యాల నృత్యశీ,మరగాలు కాళ్లకు పొడవైన కట్టెలు కట్టుకుని ప్రదర్శన, లంబాడి మహిళలచే కోలాట ప్రదర్శన,స్థానిక స్త్రీ, పురుషులచే కోలాట ప్రదర్శన,డ్రమ్స్,తప్పెట్లు, మేళాతాళాలు, నాదస్వరం,ఆటల పాటలతో జాతర మహోత్సవ కార్యక్రమాలు ఘనంగజరిగాయి. సాయంత్రం4గంటలకుదీపారాధన జ్యోతుల ఉత్సవం, ఉట్ల పరుష సందర్భంగా ఉట్లమాను ఉత్సవం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.ధూళి ఉత్సవం, పూర్ణహుతి,అనంతరం తీర్థ ప్రసాదం గావించారు.సాయంత్రం 6గంటలకు సాయంకాల హోమం,పూర్ణాహుతి,కళశ ఉద్వాసన తదితర పూజ కార్యక్రమాలతో శ్రీ రామ నవమి వేడుకల మహోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా ముగిసాయి.శ్రీరామ నవమి వేడుకల మహోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేసిన యావన్మశీది భక్తులకు, గంగులవాయిపాళ్యం,గోవిందాపురశీ పంచాయతీల గ్రామాల ప్రజలకు,సకల జనులకు, ప్రతి ఒక్కరికి దేవస్థానములు కమిటి చైర్మన్ డాక్టర్ రఘువీరారెడ్డిపేరుపేరున కృతజ్ఞతలు తెలియజేశారు.







# అనారోగ్య బాధితుడికి ‘ఇన్ఫినిటీ‘ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ భరోసా

**కళ్యాణదుర్గం టౌన్ మార్చి 29 మనం న్యూస్ :** రెండున్నరేళ్లుగా వీడని బంధం అగని సాయం మందులు ఆగితే ప్రాణం ఆగినట్టే నెలలు గడుస్తున్నా.. సంవత్సరాలు మారుతున్నా ఇచ్చిన మాట మారలేదు, చేస్తున్న సాయం ఆగలేదు రెండున్నరేళ్లుగా నిరంతర ప్రాణదాత ఇన్ఫినిటీ బద్దే నాయక్ కష్టాల్లో ఉన్న వారికి చేయూతనివ్వడమే పరమావధిగా భావించే ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు అనారోగ్యంతో బాధపడుతున్న ఒక పేద కుటుంబానికి అండగా నిలుస్తూ రెండున్నారేళ్లుగా నిరంతరాయంగా మందులు అందజేస్తూ ప్రాణదాతగా నిలిచారు.కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన మహేంద్ర అనే వ్యక్తి గత కొంతకాలంగా తీవ్రమైన లివర్ వ్యాధితో బాధపడుతున్నారు. నిరుపేద కుటుంబం కావడంతో, నెలకు సుమారు రూ.12,000 ఖరీదైన మందులు కొనడం ఆ కుటుంబానికి భారమైంది. ఈ విషయాన్ని తెలుసుకున్న బద్దే నాయక్ ఆ బాధితుడికి అండగా ఉంటానని అప్పట్లో హామీ ఇచ్చారు రెండేళ్లుగా వీడని బంధం.. అగని సాయం మాట ఇవ్వడమే కాదు, దానిని చేతల్లో చూపిస్తూ గత రెండున్నర ఏళ్లుగా ప్రతి నెల తప్పకుండా రూ.12,000 విలువైన మందులను ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అందజేస్తున్నారు. తాజాగా, అపోలో ఫార్మసీ సిబ్బంది సమక్షంలో ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్, వైస్ చైర్మన్ సురేష్ కుమార్ కలిసి బాధితుడికి మందులను పంపిణీ చేశారు. సాయంపై గ్రామస్తుల హర్షం సొంత మనుషులే పట్టించుకోని ఈ రోజుల్లో, ఒక కుటుంబం కష్టాన్ని తన కష్టంగా భావించి లక్షల రూపాయల విలువైన మందులను రెండేళ్లుగా ఉచితంగా ఇస్తున్న బద్దే నాయక్ సేవలు వెలకట్టలేనివిమందులు ఆగితే ప్రాణం ఆగినట్టే




బోరంపల్లి అనారోగ్య బాధితుడికి ప్రాణ దాత ఇచ్చే మందులుఆగితే....ప్రాణం ఆగినట్టే అని బాధితుడు వాపోయాడు. పూర్తిగా ఆసుపత్రి లో అడ్మిషన్ లో ఉండాల్సిందే అని బాధితుడు అన్నారు. నిరంతరం ప్రజా సేవలో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం ప్రజా సేవలోనే ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ పనిచేస్తోంది.కేవలం సేవే లక్ష్యంగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలు మరెంతో మందికి స్ఫూర్తిదాయకం చైర్మన్ బద్దే నాయక్ మానవతా దృక్పథంపై నియోజకవర్గ వ్యాప్తంగా ప్రశంసల జల్లు కురుస్తోంది

# తమిళనాడు హోసూరులో ప్రముఖ శుభవాస్తు పండిత్ ధనుంజయ స్వామికి ఘన సన్మానం



**మడకశిర,మార్చి 29,మనంన్యూస్:** మడకశిర పట్టణం సమీపంలోని పెనుకొండ రోడ్డులో గల భూమానంద శ్రమం వ్యవస్థాపకులు,ప్రముఖ శుభవాస్తు పండిత్ చందక చర్ల ధనుంజయ స్వామికి తమిళనాడు రాష్టంలోని హోసూరులో ఓ కుటుంబ సభ్యులు కలసి శాలువా కప్పి పూలహారం వేసి ఘనంగా సన్మానించారు. భూమనంద ఆశ్రమంలో ప్రతినెల 3వ తేదీన నిర్వహిస్తున్న ఉచిత వాస్తు సలహాలు,సూచనలు భాగంగా హోసూరు కు చెందిన ఓ కుటుంబం తమ నివాసంలో ఉన్న వాస్తు దోషాలతో నానా ఇబ్బందులు,కష్టాలను భరించలేక తాము శుభ వాస్తు యూ ట్యూబ్ ఛానల్ ద్వారా ధనుంజయ స్వామి వారు నిర్వహిస్తున్న ఉచిత వాస్తు సలహాలు కార్యక్రమానికి హాజరై వారు నివాసం ఉంటున్న ఇంటి స్కెచ్ ను ప్రముఖ వాస్తుపండిత్ ధనుంజయ స్వామికి వివరించారు.స్పందించిన స్వామి ప్రస్తుతం వారు నివాసం ఉంటున్న వాస్తు దోషాలు నివారణకు చిన్న,చిన్న మార్పులను సరిచేసుకుంటే అంతా మంచి జరుగుతుందని స్వామి ఇచ్చిన ఉచిత సలహాలతో వారు చేర్పులు,మార్పులు చేసుకున్న తర్వాత ఆ కుటుంబానికి అంతా మంచి జరుగుతుండడంతో వారు హోసూరుకు స్వామిని ప్రత్యేకంగా ఆహ్వానించి తమ చిరు సత్కారం చేసి వాస్తు పండిత్ చందక చర్ల ధనుంజయ స్వామికి కృతజ్ఞతలు తెలియజేసారని స్వామి శిష్య బృందం వారు తెలిపారు.

# ఆర్డీటీ సంస్థ ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్‌కు కృషి చేసిన ఎమ్మెల్యే అమిలినేనిని సురేంద్రబాబు సన్మానించిన ఎస్సీ సెల్ నాయకులు



**కళ్యాణదుర్గం టౌన్ మార్చి 29 మనంన్యూస్** : అనంతపురం జిల్లా ప్రాంత ప్రజల పాలిట వర ప్రదాయనిగా పనిచేస్తున్న ఆర్డీటీ సంస్థకు నిధులు రాకుండా అడ్డంకిగా మారిన ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ సమస్యను స్థానిక జిల్లా ఎమ్మెల్యేలతో కలసి ఎమ్మెల్యేఅమిలినేని సురేంద్రబాబుఇటు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుని, మంత్రి నారా లోకేష్‌నికలిసి ఆర్డీటీ ప్రాముఖ్యత తెలియజేసి అదేవిధంగా కేంద్ర మంత్రుల ద్వారా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాని కలసి ఆర్డీటీ ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యూవల్ కోసం విశేషంగా కృషి చేసినఎమ్మెల్యేఅమిలినేనిసురేంద్రనికళ్యాణదుర్గంఎస్సీసెల్ నాయకులుసుగేపల్లి సురేంద్ర,నారాయణపురంమల్లేష్,దొణతిమ్మ, తిప్పేస్వామి, రామాంజనేయులు, రాము,గోపాల్,గోవిందు, మల్లికార్జునలు గజమాలతో ఘనంగా సన్మానించారు

# ఘనంగా మట్టలాదివారం

**ఓడి చెరువు, మార్చి 29,మనంన్యూస్ :** మండల కేంద్రం లోని సి అండ్ ఐ జి మిషన్ చర్చిలో మట్టలాదివారాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. క్రైస్తవులు మట్టలు పట్టుకుని చర్చి చుట్టూ ప్రదర్శన నిర్వహించారు. హోసన్నా జయము అంటూ నినాదాలు చేశారు. ప్రత్యేక గీతాలను ఆలపించారు. మట్టలాదివారం విశిష్టతను పాస్టర్ డాక్టర్ రెవరెండ్ ఎంజీ జయానందం వివరించారు. ప్రతి ఒక్కరూ యేసు క్రీస్తు చూపిన సన్మార్గంలో నడవాలని తెలిపారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో చర్చి కార్యదర్శి దార్ల రాజశేఖర్, సంఘ సభ్యులు సునీల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

- ప్రధాన అర్చకులు సిద్దలింగేశ్వర స్వామి



**అమరాపురం,మార్చి 29,మనంన్యూస్:** అతి పురాతనమైన,నొళశీబరాజులు పాలించిన ,ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రమైన హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామి వారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం ప్రధాన అర్చకులు సిద్దలింగేశ్వర స్వామి తెలిపారు. ఉదయం స్వామి వారికి వివిధ అభిషేకములు, పంచామృతభిషేకం జరిపి,వివిధ పూల మాలలతో ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతినిచ్చి,భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు.ఈ కార్యక్రమం లో ఈ ప్రాంత వాసులే కాక,ఉమ్మడి అనంత పురము జిల్లా,కర్ణాటకలోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు అమరాపురం వారపుసంత బస్ స్టాండ్ దినసరి సంత బహిరంగ వేలం పాట

- పంచాయతీ కార్యదర్శి యోగానంద



**అమరాపురం,మార్చి 29,మనంన్యూస్:** నేడు సోమవారంమండల కేంద్రమైన అమరారాపురం మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన అమరాపురం పట్టణంలోని వారపు సంత,బస్ స్టాండ్,దినసరి సంతల హక్కు అనుభవం కలిగి ఉండుటకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్య దర్శిపి.యోగానందతెలిపారు.ఈ సందర్బంగా అయన విలేకరులతో మాట్లాడుతూఎంపీడీఓ డి.రామారావు,డెప్యూటీ ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్ వారి ఆదేశాల మేరకు నేడు స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఉదయం 11గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. కావున వేలం పాటలో పాల్గొనేవారు వారపు సంత,బస్‌స్టాండ్,దినసరి సంతలకురూ 10వేలు చొప్పు న డిపాజిట్ డబ్బులు చెల్లుంచి వేలం పాటలో పాల్గొన వలసినదిగా అయన కోరారు. మరింత సమాచారం కోసం వేలం నిబంధనలుకోసం కార్యాలయం పని వేళలో సంప్రదించాల్సిందిగా కార్యదర్శి యోగానంద తెలిపారు.

## రాప్తాడు కన్వీనర్లకు పరిటాల సునీత సన్మానం



**రాప్తాడు, మార్చి 29, మనంన్యూస్:** రాప్తాడు మండలం కన్వీనర్లను ఎమ్మెల్యే పరిటాలసునీతసన్మానించారు. తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావం దినోత్సవంసందర్భంగా రాప్తాడుతెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశంనిర్వహించారు.సమావేశంలో పలువురు సీనియర్ నాయకులను ఎమ్మెల్యే పరిటాల సునీత సన్మానించారు. గత 20 సంవత్సరాలుగా కన్వీనర్లుగా పని చేసిన... మాజీ కన్వీనర్లు ఎర్రగుంట నారాయణస్వామి, రాప్తాడు సాకే నారాయణ స్వామి, ప్రస్తుత కన్వీనర్ పంపు కొండప్ప ను సన్మానించారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పేద ప్రజల ఆకలి తీర్చిన అన్నదాత ఎన్టీఆర్

- టిడిపి 44ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఈరన్న



**మడకశిర,మార్చి 29,మనంన్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పేదల ఆకలి తీర్చిన అన్నదాత నందమూరి తారక రామారావు నని స్థానిక మాజీ ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న తెలిపారు.మడకశిర పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం వద్దగల టిడిపి కార్యాల్యంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఘనంగా జరుపుకున్నారు.ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి,ప్రత్యేక పూజలు నిర్వహించి ఘన నివాళులు అర్పించారు.పార్టీ జెండా పథకాన్ని ఎగురవేసి భారీ ఎత్తున ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి టిడిపి శ్రేణులకు,ప్రజలకు వారు స్వీట్స్ పంచిపెట్టారు.ఈ సందర్బంగా మాజీ ఎమ్మెల్యే,తనయుడు యువనాయకుడు డాక్టర్ సునీల్ కుమార్‌లు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నట సార్వ బౌముడు ఎన్టీఆర్ టిడిపిని స్థాపించిన అనతి కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆకలితో అన్నం ప్రభు అంటూ పేదలు ఆకలితో అలమటిస్తుంటే వెంటనే స్పందించిన ఎన్టీఆర్ రూ 2లకే కిలో బియ్యం పథకంనకు శ్రీకారం చుట్టి పేదల ఆకలి కేకలకు చెక్ పెట్టిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందన్నారు.అక్కడికే ఆగకుండా కూడు, గూడు,బట్టల పథకంద్వారా పెదాలకు ప్రభుత్వ ఇల్లు,జనతా వస్త్రాలు పంపిణికి శ్రీకారం చుట్టి తెలుగు ప్రజల ఆత్మ గౌరవవంను ప్రపంచానికే చాటి చెప్పిన ఎన్టీఆర్ ఆశయాల సాధనకోసం సిఎం చంద్రబాబు నాయుడు కూడా అదే బాటలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టంను అన్నివిధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా నిస్తున్న విషయం తెల్సిందేనన్నారు.తాత,తండ్రి బాటలోనే యువనేత,రాష్ట్ర ఐటి,విద్య శాఖ మంత్రి నారా లోకేష్ పసుపు సైన్యంనకు అండగా నిలుస్తూ తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా శ్రమిస్తున్న విషయం తెల్సిందేనన్నారు.తండ్రి,కుమారుడు సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వర్ణాంధ్ర ప్రదేశ్ దిశగా అడుగులు వేయడం ఖాయమని వారుఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశ్వర్థరామప్ప, మున్సి పల్ మాజీ చైర్మన్ ప్రకాష్,రైతు అధ్యక్షుడు రాజ్ గోపాల్,ఎస్సీ సెల్ నాయకుడు కెంచప్ప, నాయకులు నరసేగౌడ్,చిన్నప్ప,శ్రీనివాస్ టిడిపి యూత్స్ పత్తికుంట నరేష్,రమేష్ తదితరులు,అభిమానులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఈదురబలాపురంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బోయ నరసింహమూర్తి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ

**సోమందేపల్లి టౌన్ మార్చి 29 మనంన్యూస్ :** ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల పరిధిలోని ఈదుల బలాపురం గ్రామంలో యువ నాయకుడు పాల డైరీ బోయ నరసింహమూర్తి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ జెండా ను ఆవిష్కరణ చేసి, ఎన్టీఆర్ చిత్రపటానికిపూజలు నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ 44 ఏళ్లుగా రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర టిడిపి పార్టీ వేయడం జరిగిందన్నారు. పేదవాడికి పట్టడన్నం, కూడుగూడు నినాదంతో తెలుగుదేశం పార్టీ పుట్టుకు రావడం జరిగింది అన్నారు. టిడిపి పార్టీ ఆవిర్భావంతోనే రాష్ట్రంలో అనేక సంస్కరణలు మొదలయ్యాయి అన్నారు. ప్రతి ఇంటికి బియ్యాన్ని అందించి ఆకలి ఎరుగని రాష్ట్రంగా తీర్చిదిద్దిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. నాటి మండల వ్యవస్థ దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శప్రాయం అన్నారు. నాటి ఎన్టీఆర్ అడుగుజాడల్లో నేటి సీఎం



చంద్రబాబునాయుడుముందుకెళ్తూరాష్ట్రాన్ని సం పన్న రాష్ట్రంగా అన్నిరంగాలలోతీర్చిదిద్దడం జరుగు తుందన్నారు. టిడిపి అంటే బీసీల పార్టీ అని బీసీల కుపెద్దపీటవేసినపార్టీటిడిపిఅన్నారు. పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిల్చిన తెలుగుదేశం పార్టీ



- 44వ సంవత్సరం ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో తెలుగు తమ్ముళ్లు

**రొళ్ల,మార్చి 29,మనంన్యూస్:** తెలుగువారి ఆత్మ గౌరవనికి ప్రతీకగా నిలిచిన ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీనని తెలుగు తమ్ముళ్లు తెలిపారు.మండల కేంద్రమైన రొళ్లలో టిడిపి 44వ ఆవిర్బవా దినోత్సవం సందర్భంగా ఆదివారం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహంనకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.టిడిపి జెండా పతాకంను ఎగుం వేశారు.టిడిపి ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు,ప్రజలకు స్వీట్లు పం చిపెట్టారు.ఈ సందర్బంగా రాష్ట్ర కుంచిటి వక్క లిగా సాధికారత కన్వీనర్ విఎం పాండురంగప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి,సింగల్ విండో అధ్యక్షుడు దాసరెడ్డి,టిడిపి మండల కన్వీనర్ జికె ఈరన్న,రాష్ట్ర ఏపీఐఐసి డైరెక్టర్ లు మాటా డుతూ మహానేత,అన్నదాత నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీని సిఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టంను అన్నివధాలుగా అభివృద్ధి దిశగా పలు మైలురాళ్లు చేరుకుంటున్న విషయం తెల్సిందేనన్నారు.అదేవిదంగా యువనేత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో టిడిపిని మరింత బలోపేతం చేస్తుండడం పట్ల వారు హర్షం వ్యక్తం చేసారు.తెలుగు ప్రజల ఐక్యత, స్వాభిమానం మరింత బలపడాలని, ప్రజల అభివృద్ధి లక్ష్యంగా రాజకీయాలు కొనసాగాలని వారు ఆకాంక్షిశీచారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల క్లస్టర్ కన్వీనర్,కో కన్వీనర్ గుడ్డు గురుకి మారుతి,యువనాయకులురవికుమార్,భరత్ నవీన్ కుమార్,నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 1న నిర్వహించే రణభేరి 3.0ను జయప్రదం చేయండి

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి పిలుపు



**ధర్మవరం అర్బన్ మార్చి 29 మనంన్యూస్ :** ఉద్యోగ ఉపాధ్యాయుల పిఆర్సి ఏర్పాటు, పెండింగ్ డి.ఏ.లు, బకాయిల చెల్లింపు, మెమో నెంబర్ 57 వర్తింపు సిపిఎస్ రద్దు తదితర ఆర్థిక సమస్యల పరిష్కారం కొరకు యుటిఎఫ్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపుమేరకు 2026 ఏప్రిల్ 1వ తేదీ, జిల్లా కేంద్రం పుట్టపర్తి నందు జరగబోవు ఒకరోజు నిరాహార దీక్షలను చేపట్టనున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి, సత్యసాయిజిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ రామకృష్ణ నాయక్, జిల్లా కార్యదర్శి అమర్ నారాయణరెడ్డి, తెలిపారు. ఒక రోజు నిరాహార దీక్ష కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యా యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ధర్మవరం పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాల యంలో నిర్వహించిన సమావేశం నందు పిలుపునిచ్చారు. పిఆర్సి కమీషన్ చైర్మన్ ను వెంటనే నియమించాలి. 29% ఐ.ఆర్. వెంటనే ప్రకటించాలి. పెండింగ్ డి.ఏలు విడుదల చేయాలి. ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లిం పుకు రూట్ మ్యాప్ ప్రకటించాలి. సిపిఎస్ రద్దు చేయాలి. మెమో 57 ప్రకారం 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి పాత పెన్షన్ అమలు చేయాలి.హెల్త్ కార్డుల, మెడికల్ బిల్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి.కోవిడ్ సమయంలో మరణించిన 953 పంచాయతీ రాజ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించాల,ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శులు అమర్ నారా యణరెడ్డి, ధర్మవరం డివిజన్ యుటిఎఫ్ నాయకులు ఆంజనేయులు, వెంకట కిషోర్, సకల చంద్ర శేఖర్ ,కృష్ణ తేజ, పెద్దకోట్ల సురేష్, ప్రదీప్, పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రానికి ఎప్పుడు ఏ కష్టం వచ్చినా నిలబడింది, నిలబడేది.. టిడిపినే

## గాంధీనగర్ కార్యాలయం వద్ద ఘనంగా 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ధర్మవరం అర్బన్ మార్చి 29 మనంన్యూస్ :** తెలుగు రాష్ట్రానికి, తెలుగు ప్రజలకు ఎప్పుడు ఏ కష్టం వచ్చినా.. నిలబడింది, నిలబడేది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్అన్నారు. ధర్మవరంపట్టణంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గాంధీనగర్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసినకార్యక్రమంలోశ్రీ రామ్ పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత జెండా ఆవిష్కరణ చేశారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు, నాయకులకు అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. పార్టీ ఆవిర్భావంనుంచి కీలకంగా పని చేస్తున్న సీనియర్ నాయకులకు, ఇటీవల కాలంలో పార్టీలో యాక్టివ్ గా పని చేస్తున్న నాయకులను శ్రీరామ్ ఘనంగా సత్కరించారు. క్రమశిక్షణతో విలువలు కలిగిన రాజకీయాలతో ముందుకు వెళ్తామంటూ పార్టీ శ్రేణులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పార్టీ కార్యాలయం వద్ద నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ మార్చి 29న హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఒక విప్లవం పురుడు పోసుకుందని గుర్తు చేశారు. రాష్ట్రంలోమార్పు కోసం, తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం ఎన్టీఆర్ పార్టీ స్థాపించి ఒక సరికొత్త విప్లవానికి శ్రీకారం చుట్టారన్నారు. ఎంతోమంది వెనుకబడిన తరగతుల వారిని, వర్గాలను చట్ట సభలకు తీసుకెళ్తూ, ఆర్థిక, రాజకీయ అసమానతలను రూపుమాపే విధంగా టిడిపి ప్రస్థానం ప్రారంభమైందన్నారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆ రోజు నుంచి ఈరోజు వరకు పార్టీలో లక్షలాదిమంది కార్యకర్తలు ఉడుకు రక్తంతో సైనికుల్లా పని చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ప్రజలకు కష్టం వచ్చినా, ఏ ఇబ్బంది కలిగిన ముందుగా స్పందించింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని గుర్తు చేశారు. చాలామంది నాయకులు పార్టీని మారచ్చు కానీ.. జెండా పట్టుకున్న కార్యకర్త మాత్రం ఇప్పటివరకు కిందకు దించలేదని, మార్చలేదని అన్నారు. పార్టీ అధికారంలో ఉన్నప్పటికంటే లేనప్పుడే ఎక్కువగా కష్టపడి పని చేసే సైనికులు ఒక తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఉన్నారన్నారు. ముఖ్యంగా ధర్మవరంలో నెలకొన్న పరిస్థితి గురించి శ్రీరామ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆరోజు ఉన్న క్లిష్ట పరిస్థితుల్లో తాను ఇక్కడికి వచ్చినప్పుడు భయం వేసిందని.. కానీ ఇక్కడున్న నాయకులు, కార్యకర్తలే నన్ను ముందుండి నడిపించారన్నారు. ఎంత కష్టమొచ్చినా ఏం వచ్చినామేమున్నామంటూముందుకు నడిచారన్నారు. ఇంత కష్టపడిన తర్వాత బిజెపికి టికెట్ వచ్చినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను మీరకుండా కూటమి గెలుపు కోసం పని చేసిననాయకులు, కార్యకర్తలు ఇక్కడ ఉన్నారన్నారు. రాష్ట్రంలోఎప్పుడు అభివృద్ధి జరిగిందన్నా.. సంక్షేమ ఫలాలు అందాయన్నా అది తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమేనని శ్రీరామ్ అన్నారు. జిల్లా విషయానికి వస్తే హంద్రీనీవా, కియా వంటివి తెలుగుదేశం పార్టీ ఉన్నప్పుడే వచ్చాయన్నారు. క్రమశిక్షణ కలిగిన పార్టీగా ఈ 44 ఏళ్లు మాత్రమే కాకుండా.. మరో 200 ఏళ్లైనా సరే టిడిపి బలంగా నిలబడుతుందని శ్రీరామ్ అన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా ఇన్చార్జ్ మహేష్ చౌదరి క్రమతం కాటమయ్య రాఘవ రాంపురం శ్రీనివాసులు,దర్శనమలనరసింహులు, మాజీ జడ్పిటిసిమేకల రామాంజనేయులు, మీడియా అధికార ప్రతినిధి శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.





# టిడిపి ఉత్తమ మండల కన్వీనర్‌గా కల్లుమర్రి నాగరాజు

## సిఎం మంత్రి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్సీ లకు కృతజ్ఞతలు



**మడకశిర,మార్చి 29,మనంన్యూస్:** మడకశిర నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ మడకశిర మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు ఎంపిక పట్ల మండల టిడిపిశ్రేణులు తమహర్షం వ్యక్తం చేసారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మడకశిర నియోజకవర్గం ఉత్తమ మండల పార్టీ అధ్యక్షుడు ఏ గ్రేడ్‌గా గుర్తించడం విశేషం. ఈ సందర్భంగా మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే,టిడిపి జిల్లా అధ్యక్షుడు రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలుకలసి నాగరాజుకు శాలువాకప్పి,పూలహారం వేసి ఘనంగా సన్మానించారు. ఈసందర్బంగా ఉత్తమమండలకన్వీనర్నాగరాజు మాట్లాడుతూ తన సేవకు గుర్తింపు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర యువ నాయకుడు మంత్రి నారా లోకేష్, సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి లకు మండల కన్వీనర్ ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు

# పెనుకొండలో మన కీ బాత్ కార్యక్రమం

## విద్యార్థులకు పెన్నుల పంపిణీ



**పెనుకొండ మార్చి 29 మనంన్యూస్ :** పెనుకొండ పట్టణంలోని ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం మన్ కీ బాత్ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర, జిల్లా భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు హరీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ "మన కీ బాత్" కార్యక్రమాన్ని విద్యార్థులు, సిబ్బంది కలిసి వీక్షించారు. అనంతరం సుమారు 130 మందివిద్యార్థులకుపెన్నులుపంపిణీచేశారు. జిల్లాసీనియర్నాయకులు ఎనుముల రామకృష్ణ,అంగడిరామాంజనేయులు,మేకలరవి,హనుమంతు యాదవ్, ముత్యాలమ్మ, సుభద్రమ్మ, రామాంజనమ్మ, త్రినాథ్, యత్తి రాజుపాల్గొన్నారు.



# ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం పాటు పడుదాం

## – ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కన్వీనర్ సింగల్ విండో అధ్యక్షులు



**అమరాపురం,మార్చి 29,మనంన్యూస్:** నటసార్వభౌముడు,మహానేత దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఆశయాల సాధన కోసం పాటు పడుదామని టిడిపి మండల కన్వీనర్ ఇ.కృష్ణ మూర్తి,అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఎన్. గణేష్‌లు తెలిపారు. మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం నకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. టిడిపి 44వఆవిర్బవా దినోత్సవం సందర్భంగా ఆదివారం పార్టీ జెండా ఎగురవేసి,కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానేత, దివంగత ముఖ్యమంత్రి, అన్నదాత నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీని సిఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంను అన్నివి ధాలుగా అభివృద్ధి దిశగా పలు మైలురాళు చేరుకుంటున్న విషయం తెల్సిందేనన్నారు. అదేవిదంగా యువనేత,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో టిడిపిని మరింత బలోపేతం చేస్తుండడం పట్ల వారు హర్షం వ్యక్తం చేసారు. తెలుగు ప్రజల ఐక్యత, స్వాభిమానం మరింత బలపడాలని, ప్రజల అభివృద్ధి లక్ష్యంగా రాజకీయాలు కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గం బిసిసెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్,మాజీ ఎంపీపీ మీనాక్షిరామిరెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ దాదాపీర్, మండలడీలర్ల సంఘం అధ్యక్షుడు బంగారుపాళ్యం తిప్పేస్వామి, క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, కో కన్వీనర్మంజుతారక్,ప్రధాన కార్యదర్శి నాగరాజు, టిడిపి యువ నాయకుడు శివకుమార్ (కెఎన్ఎం),తమ్మడేపల్లి పంచాయతీ కన్వీనర్ గౌడనకుంట ఎల్ఐసి నాగరాజు,చెరువు ఆయకట్ట చైర్మన్ గురుసిద్దప్ప,వీరాపురం చెన్నప్ప, మీసేవ నిరంజన్ తదితరులు, నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు. గుడ్డు గురుకి మారుతి, యువనాయకులు రవికుమార్,భరత్నవీన్ కుమార్, తదితరులు నాయకులు,వివిధఅనుబంధసంఘాల నాయకులు, అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# బందార్లపల్లిలో విషాదం ....ఈతకు వెళ్లి తండ్రి మృతి 8 ఏళ్ల కుమారుడు గల్లంతు



**నల్లచెరువు, మార్చి 29 మనంన్యూస్ :** మండల పరిధిలోని బందార్లపల్లి గ్రామంలో ఆదివారం విషాద ఘటన చోటు చేసుకుంది. ఈతకు వెళ్లిన తండ్రి మృతి చెందగా, 8 ఏళ్ల కుమారుడు గల్లంతయ్యాడు. గ్రామానికి చెందిన రాము ఉదయం కూలి పనికి వెళ్లి మధ్యాహ్నం ఇంటికి చేరుకున్నాడు. అనంతరం గ్రామంలోని బార్బర్ షాప్‌లో జుట్టు కత్తిరించించుకుని, తన కుమారుడు చిన్నప్ప (8)తో కలిసి సమీపంలోని హంద్రీనీవా కాలువకు స్నానం చేసేందుకు వెళ్లాడు. స్థానికుల కథనం ప్రకారం, రాము తన కుమారుడిని మెడపై కూర్చోబెట్టుకుని కాలువలోకి దూకాడు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఇద్దరూ అదుపుతప్పి గల్లంతయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని గ్రామస్తుల సహకారంతో గాలింపు చర్యలు చేపట్టారు. గాలింపులో భాగంగా రాము మృతదేహాన్ని వెలికితీసినట్లు పోలీసులు తెలిపారు. గల్లంతైన చిన్నారి చిన్నప్ప కోసం శోధన కొనసాగుతోంది. గ్రామంలో విషాదఛాయలు... ఘటనతో బందార్లపల్లి గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. మృతుడు రాముకు భార్య, ఇద్దరు కుమారులుఉన్నారు. చిన్నకుమారుడుగల్లంతవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు. ఒక్క క్షణంలో ఒక కుటుంబం చిద్రమైంది. నాన్నను కోల్పోయిన పిల్లలుడ కొడుకును కోల్పోయిన తల్లిడ ఇంకా ఆచూకీ లేని చిన్నారిడ అనే విషాదం గ్రామాన్ని కుదిపేసింది. తన కుమారుడు మృతి చెందడం, మనవడు గల్లంతవడం తెలిసి రాము తల్లి విలపించిన తీరు అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది. "నా బిడ్డ ఎక్కడోడ నా మనవడు ఎక్కడోడ" అంటూ ఆమె ఆర్తనాదం హృదయాలను కలిచివేసింది. ఈ ఘటనతో గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది.

# విలువలతో కూడిన విద్యను అభ్యసించాలి




**ధర్మవరం అర్బన్ మార్చ్ 29 మనంన్యూస్ :** ప్రస్తుతమున్న సమాజంలో విలువలతో కూడిన విద్యను విద్యార్థుల అభ్యసించాలని కేహెచ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి,డాక్టర్ వివేక్ పేర్కొన్నారు. శనివారం రాత్రి వంశీ క్రిష్ణ నోబెల్ స్కూల్, కేశవ నగర్, టౌన్ బ్రాంచ్ రెండవ వార్షికోత్సవ కార్యక్రమము జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి , స్థానిక వైద్యులు డాక్టర్ వివేక్ , మాజీ మునిసిపల్ చైర్మన్ బీరే గోపాల క్రిష్ణ హాజరయ్యారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ విద్యార్థిదశ నుంచి క్రమశిక్షణకలిగినవిద్యనుపొందాలన్నారు. ఆటపాటలతోవిద్యార్థులు అలరించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బీరేవంశీ క్రిష్ణ ,ప్రిన్సిపాల్శిరీష , ఉపాధ్యాయిని,ఉపాధ్యాయ బృందం తల్లితండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు ప్రార్ధన మందిరాలలో మట్టల ఆదివారం



**అనంతపురం, మార్చి 29, మనంన్యూస్** : నగరంలో పలు ప్రార్ధన మంది రాల్లో మట్టలఆదివారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఏసుక్రీస్తు పురుత్థానుడై లేచిన రోజున జరుపుకునే ఈస్టర్ పర్వదినానికి వచ్చే ముందు ఆదివారం మట్టలతో వేడుకలు జరుపుకుంటారు. నగరంలోని సిఎస్ఐ ఎస్ఐయు పలు ప్రార్ధన మందిరాలలో మట్టల ఆదివారం ప్రాధాన్యత ప్రార్ధన మందిరాల సంఘ కాపరులు వివరించారు. ఆదివారం రోజు సిఎస్ఐ చర్చి సంఘానికి ప్రత్యేక స్పీకర్‌గా విచ్చేసిన పాస్టర్ ఉష ప్రియమ్మా మాట్లాడుతూ.. దాదాపుగా 2000 సంవత్సరాల కిందట ఎరుషలేము రాజుగా క్రీస్తు జయప్రవేశం చేసిన పరిశుద్ధ రోజుగుర్తుగా పరిశుద్ధ ఆదివారము మంటలతో జరుపుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ల్ చేర్మెన్ బెన్ హర్ బాబు, పాస్టర్ జాన్ సుధాకర్,పాస్టర్‌భాస్కర్‌బాబు, సెక్రటరీ చంద్రశేఖర్, ట్రెజరర్ ఇమ్మానుయేలు, టీడీపీ క్రిస్టియన్ సెల్‌రాష్ట్రఅధ్యక్షులు ఈటె స్వామిదాసు, దేవరాజు, సామ్యూల్ చార్లెస్,స్త్రీల మైత్రి వారు, యూత్ వారు సండే స్కూల్ వారు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కదిరి రూరల్ మార్చి 29 మనంన్యూస్** : తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుక లను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం కదిరి నియోజక వర్గంలో ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో భాగంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం పివి ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు అనంతరంకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేసి పార్టీ కోసం నిరంతరం కష్టపడిన కార్యకర్తలను గుర్తించి వారికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం పుట్టిన పార్టీ అని, ఎన్టీఆర్ ఆశయాలు ముఖ్య మంత్రినారాచంద్రబాబు నాయుడు నాయకత్వంలో భవిష్యత్ నాయకులు రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో పార్టీమరింతబలోపేతంఅవుతోందని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత పటిష్టం చేస్తూ, ప్రజలసమస్యలపరిష్కారానికికట్టుబడిపని చేయాలని పార్టీ శ్రేణు లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి



స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను మాజీ మున్సిపల్ చైర్మన్ కే ఎస్ దిల్షా దున్నిసా బహావుద్దీన్‌మాజీకౌన్సిలర్లు అల్ఫా ముస్తఫా నౌషాద్ ఇలాహి రంగారెడ్డి మహబూబ్ బాషా వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణమూర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగయ్య మండల కదిరి కన్వీనర్ హరికృష్ణనాయకులు మనోహర్ నర్సిరెడ్డి అయూబ్ ఖాన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## మండలంలో బిఎల్ఎల సమావేశం



**బొమ్మ నహాల్ మార్చి 29 మనంన్యూస్** : వైసీపీ పార్టీ వ్యవస్థాపకులు, ఏపీ మాజీముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం మండలం లోని ఉద్దేహాల్ గ్రామంలో వైసీపీ నాయకుడు రాజకుమార్ కాంప్లెక్స్ లో బి ఎల్ ఎ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాథితిగా రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ రాజ్ కుమార్ ,జిల్లా పంచాయితీరాజ్ విభాగ జనరల్ సెక్రటరీ పరమేష్, జిల్లా బీసీ సెల్ సెక్రటరీ లక్ష్మీనారాయణ జిల్లా ట్రేడ్ యూనియన్ జనరల్ సెక్రటరీ కోటి రెడ్డి, రాయదుర్గం నియోజకవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు అంజిరెడ్డి, మండల కన్వీనర్ ఆర్. రామాంజినేయులు,వైస్ ఎంపీపీ కందేపల్లి రమేష్, ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అన్నీ అనుబంధ విభాగ అధ్యక్షులు వైస్సార్సీపీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు హాజరయ్యారు.



# ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**హిందూపురం మార్చి 29 (మనంన్యూస్)** : స్థానిక శాసనసభ్యులు పద్మ భూషన్ నందమూరి బాలకృష్ణ ఆదేశాలు మేరకుతెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్ నందు తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రేణులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జోహార్ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం తారకరామా సర్కిల్లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఆర్ ఎం ఎస్ ఫంక్షన్లో నందు పార్టీ నాయకులు జండా ఆవిష్కరించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల అర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ వెంకటేష్, హిందూపురం రూరల్ చిలమత్తూరు లేపాక్షి మండల కన్వీనర్లు రాము, శ్రీనివాసులు, అభి ,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ జెవి అనిల్ కుమార్, నాగరాజు, నందమూరి ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శులు, కార్పొరేషన్ డైరెక్టర్లు పరిమళ , చంద్ర శేఖర్

### తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం బడుగు బలహీన వర్గాలకు వరం

యాదవ్, బేకరీ గంగాధర్, జయప్ప ,సింగిల్ విండో ప్రెసిడెంట్ చెన్నమ్మ ,శ్రీదేవి, ఆర్ఎంఎస్ షఫివుల్లా, రంగారెడ్డి, నందీశ్, మారుతి ప్రసాద్ తదితరులు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం బడుగు బలహీన వర్గాలకు వరమనే దేశ రాష్ట్ర రాజకీయాల్లో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చింది తెలుగుదేశం పార్టీ అన్నారు. 44 వసంతాల్లో ఎన్నో ఒడిదుడుగులు ఎదుర్కొన్న పార్టీ గొప్ప గొప్ప విజయాలు స్వంతం చేసుకుందన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలులో అన్ని ప్రాంతీయ పార్టీలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఏ రాజకీయ పార్టీల నుండి పార్టీ సభ్యత్వాలు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీకి ఉన్నారని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణ అంకిత భావంతో పనిచేస్తూ పార్టీకి నడిపిస్తున్నారని మంచి కార్యకర్తలు పార్టీ విధానాలతో తెలుగుదేశం పార్టీ 44 సంవత్సరాలు ప్రజలకు ఎన్నో సేవలు అందించడం జరిగింది అన్నారు. సమావేశంలో నియోజవర్గం సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఐటీడీపీ అధ్యక్షులు రామాంజనేయులు, నాయకులు నెట్టప్ప ,భాస్కర్, దుర్గా నవీన్, రాఘవేంద్ర ,సతీష్ కుమార్, ఇందాద్, అన్వర్ డైమండ్ బాబా తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుక



**నార్పల మార్చి 29 మనం న్యూస్ :** మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాలతో టిడిపి నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు ఆధ్వర్యంలో టిడిపినాయకులు టిడిపి44వఆవిర్భావదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టిడిపి పతాకాన్ని ఆవిష్కరించి, టిడిపి వ్యవస్థాపకులు ఎన్టి రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆకుల విజయ్ కుమార్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు ఎన్టీఆర్ అందించిన సేవలను కొనియాడారు. పేదలకు చౌక బియ్యం, పక్కా గృహాల నిర్మాణం, వస్త్రాలు పంపిణీ, కరువు ప్రాంతాలకు జలసిరులు, మహిళలకు ఆస్తి హక్కు, మండల వ్యవస్థ నిర్మాణం లాంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఎన్టీరామారావుఅమలుచేశారని వెల్లడించారు. కార్యక్రమంలో రంగాపురం సర్పంచ్ కుల్లాయప్ప ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అమరావతిపై కూటమినేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండించిన మాజీ ఎమ్మెల్యే

**ధర్మవరం అర్బన్ మార్చి 29 మనం న్యూస్ :** రాష్ట్రంలోని అమరావతిపై కూటమినేతలు చేస్తున్న అసత్య ప్రచారాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు తమ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అమరావతి రాజధానికి వైయస్సార్ పార్టీ ఎప్పుడు కూడా వ్యతిరేకము కాదు అని, టిడిపి వారు రాజధాని పేరుతో చేస్తున్న భూ దందాకు మాత్రమే వైయస్సార్ పార్టీ వ్యతిరేకమని వారు స్పష్టం చేశారు. రైతులకు జరుగుతున్న అన్యాయంపై నిరంతరము వైయస్సార్ పార్టీ పోరాటం చేసి తీరుతుందని వారు సవాల్ విసిరారు. చంద్రబాబు అండ్ కో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి రాజధాని అమరావతి వేదిక అయిందని, రియల్ ఎస్టేట్ వ్యాపారులకేమో మంచి ప్లాట్లు చూపిస్తారని, అదే వేల ఎకరాల భూములు ఇచ్చిన రైతులకు మాత్రం కంప్యూటర్లో తప్ప చూపించుకున్న మోసం చేయడం ఎంతవరకు సమంజసమని వారు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుని ప్రశ్నించారు. గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సైతం అమరావతిని శాసన రాజధానిగా ఏర్పాటు చేసి అభివృద్ధిని వికేంద్రీకరించే విధంగా చర్యలు చేపట్టిన విషయాన్ని వారు గుర్తు చేశారు. పదేళ్ల క్రితం రాజధాని రైతుల నుండి ల్యాండ్ పోలింగ్ ద్వారా 33 వేల ఎకరాలకు పైగా భూసేకరణ చెరిపి ఒక్కటంటే ఒక్కటి కూడా శాశ్వత నిర్మాణాలు చేయకుండా తాత్కాలిక నిర్మాణాలతో కేంద్ర ప్రభుత్వ నిధులను దొడ్డిదారి పట్టించారని మండిపడ్డారు. తనకు అనుకూలమైన కాంట్రాక్టర్ల కంపెనీలకు దోచిపెట్టడం నిజము కాదా అని వారు మరోసారి ప్రశ్నించారు. అంతేకాకుండా 20 వేల ఎకరాల భూ సేకరణకు సిద్ధమవడం చూస్తే చంద్రబాబు ధన దాహం తప్ప అభివృద్ధి బాట ఏది కనబడటం లేదని వారు స్పష్టం చేశారు. సాధారణంగా రింగ్ రోడ్డు కిలోమీటర్‌కు 22 కోట్లు ఖర్చు చేసి నిర్మిస్తారని, అదే రాజధానిలో మాత్రం రింగురోడ్డు కిలోమీటర్‌కి 175 కోట్లతో నిర్మించడం ద్వారా ఎంత అవినీతి జరుగుతోందో ప్రజలకు తెలుస్తోందని తెలిపారు. చంద్రబాబు



పాలనను రాష్ట్ర ప్రజలందరూ కూడా గమనిస్తున్నారని, వచ్చే 2029 ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తిరిగి వైఎస్ఆర్సిపి పార్టీకు పట్టం కడతారని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలించిన హయాంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ఇది రాష్ట్ర ప్రజలు కూడా గుర్తించడం జరిగిందని, ఇప్పుడున్న ఎన్డీఏ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచిన తూతూ మంత్రంగా అభివృద్ధి చేస్తూనే తప్ప శాశ్వతంగా చేయడం లేదని వారు తెలిపారు. ప్రజల సమస్యలపైనే వైయస్సార్సీపి పార్టీ పోరాటం చేస్తుందని, రాష్ట్ర ప్రజలకు ఎప్పుడూ పార్టీ అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు.

## బండమీదపల్లిలో తెదేపా ఆవిర్భావ దినోత్సవం



**రాప్తాడు, మార్చి 29, మనంన్యూస్:** రాప్తాడు మండలం బండమీదపల్లి లో తెలుగుదేశంనాయకులు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావం దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోనే ఊరురా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి శాఖ మంత్రి నారాలోకేష్, ఎమ్మెల్యే పరిటాలసునీతఆధ్వర్యంలోతెలుగుదేశం పార్టీ ఎదుగుదలకు కృషిచేసి పల్లె పల్లె నా అభివృద్ధి పనులు చేస్తామన్నారు. గ్రామంలో తెలుగుదేశంపార్టీజెండానిఎగురవేశారు. కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం



**చిలమత్తూరు, మార్చి 29, మనంన్యూస్** : తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. హిందూపురం నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాలకు కలిపి పట్టణంలోని ఆర్ఎమ్ఎస్ ఫంక్షన్ హాల్ నందు ఈ వేడుక నిర్వహించారు. అందులో భాగంగా చిలమత్తూరు మండల టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన సీనియర్ నాయకులను, కార్యకర్తలను ఈ సందర్భంగా సన్మానించారు.



## చెరువులో ఈతకు వెళ్లి యువకుడు మృతి

**నల్లచెరువు, మార్చి 29 మనంన్యూస్ :** మండల పరిధిలోని కె.పూలకుంట చెరువులో ఆదివారం విషాద ఘటన చోటుచేసుకుంది. ఈతకు వెళ్లిన సమీర్ అనే యువకుడు నీటిలో మునిగి మృతి చెందాడు.మృతుడు కర్ణాటక రాష్ట్రానికి చెందినవాడిగా గుర్తించారు.సమీర్ ఇటీవల పూలకుంట గ్రామంలో ఉన్న బంధువుల ఇంటికి వచ్చినట్లు సమాచారం.ఈ క్రమంలో గ్రామంలోని చెరువుకు ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయినట్లు స్థానికులు తెలిపారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉపవాసం పాటిస్తే పాపాలు తొలగిపోతాయి



**బొమ్మనహాల్లు మార్చి 29 మనం న్యూస్ :** మండలం ఉంతకల్లు శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవాలయంలో ఏకాదశి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రామాంజనేయులు స్వామి వారి ఉత్సవమూర్తికి ప్రత్యేక పూజలు చేసి, భక్తులకుదర్శన భాగ్యం కల్పించారు. ఏకాదశినిపురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధికసంఖ్యలోపాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఏకాదశి రోజున విష్ణువును ఆరాధిస్తూ ఉపవాసం పాటిస్తే పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం.

# జర్నలిస్టులు ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలి



– శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ

**అనంతపురం, మార్చి29, మనంన్యూస్ :** జర్నలిస్టులు నిత్యం కంప్యూటర్లు సెల్ ఫోన్లు చూడడం వల్ల కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని వర్కింగ్ జర్నలిస్టులందరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ అన్నారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఏపీ జర్నలిస్టు డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ ఆసుపత్రి నందు జర్నలిస్టుల ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మీనాక్షమ్మ ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ మాట్లాడుతూ నా భార్య శ్రీ మీనాక్షమ్మ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు మూడు వేలకు పైగా కంటి ఆపరేషన్లు చేయించడం జరిగిం దన్నారు. పేద ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ట్రస్టు పని చేస్తున్నదని ఇప్పుడు జర్నలిస్టులకు తమ ట్రస్ట్ ద్వారా ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని రవికాంత్ రమణ అన్నారు. జర్నలిస్టులకు ఉచితంగా అద్దాలు ఇవ్వడం జరుగుతుందని అవసరమైతే ఆపరేషన్లు కూడా నిర్వహిస్తామని జర్నలిస్టు కుటుంబ సభ్యులకు రవికాంత్ రమణ భరోసా ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షులు మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా అనేక ఏళ్లుగా జిల్లాలో పని చేస్తున్నామని, ఇప్పుడు మరో నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. జర్నలిస్టు కుటుంబాల ఆరోగ్యం పై శ్రద్ధ పెట్టి ఇప్పుడు మొదటగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్నామని మచ్చా అన్నారు. రాబోవు రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని జర్నలిస్టు కుటుంబాలు అందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఇటీవలనే జర్నలిస్టులకు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉచితంగా హెల్మెట్లు పంపిణీ చేయడం జరిగిందని, రెండో విడత కూడా పంపిణీ చేస్తామని చెప్పారు. జర్నలిస్టులు నిత్యం పని ఒత్తిడితోఉండడంకంప్యూటర్ఎక్కువగా వాడుతుండడం వల్ల కంటి సమస్యలు వస్తున్నాయని అందుకే ఉచిత కంటి శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మచ్చా రామలింగారెడ్డి తెలిపారు. డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టులకు మా హాస్పిటల్లో కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. జర్నలిస్టులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని మంచిగా జర్నలిస్టులు కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవసరమైన వారికి చికిత్సలు సైతం చేయడం జరుగుతుందని డాక్టర్ మదన్ మోహన్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు కుల్లాయి స్వామి, మల్లికార్జున, షేక్ బికారి, దామోదర్, శ్రీనివాసులు, వెంకట్, రాము, తాడిపత్రి కన్నా వేణుగోపాల్, బాలు, మురళి, సాయిరాం తదితర జర్నలిస్ట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పెద్ద ఎత్తున వర్కింగ్ జర్నలిస్టులు, వారి కుటుంబాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సమావేశం అనంతరం మదన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి నందు జర్నలిస్టుల ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రవికాంత్ రమణ, మచ్చారామలింగారెడ్డిలాంచనంగా ప్రారంభించారు. సోమవారం కూడా మదన్ సూపర్ స్పెషాలిటీ ఐ క్లినిక్ లో జర్నలిస్టు కుటుంబాలకు జర్నలిస్టులకు రెండో రోజు కూడా ఉచితంగా కంటి వైద్య శిబిరం జరుగుతుందని జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు అందరూ ఉపయోగించుకోవాలని మచ్చ రామలింగారెడ్డి కోరారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా తెదేపా 44వ ఆవిర్భావ వేడుకలు

ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు, జెండా ఆవిష్కరణ

**నల్లచెరువు, మార్చి 29 మనం న్యూస్ :** తెలుగుదేశం పార్టీ 44 ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు ప్రజాప్రతినిధులు పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మనల్ని కేంద్రం నల్లచెరువులో తెలుగుదేశం పార్టీ స్థాపించి 44 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న “పసుపు పండుగ” వేడుకలు నల్లచెరువు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మార్గదర్శకత్వంలో మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.మండల కన్వీనర్ పి. రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు.అనంతర ం పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజలకు చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవలో దాని పాత్రను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా సీనియర్ నాయకులు వాదలపల్లి అబ్దుల్ ఖాదర్,



బార్ బషీర్ అహమ్మద్, దాదేంశివారెడ్డి ,మాజీ మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ నాయుడు, వర్ది వేణు, అశ్వర్థనాయుడు,మాజీ ఎంపీపీ మాబు సాబ్, బేకరీ నాగరాజు,రాయల్ సతీష్,గుత్తా ప్రసాద్,సింగిల్ విండో రమణ, జింక లక్ష్మీనారాయణ, హర్షవర్ధన్ నాయుడు,గుత్తి చంద్ర, వర్ల భరత్ కుమార్, నరేష్, డీవీ నాగార్జున, రాళ్లపల్లి ఇంతియాజ్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా జక్కేపల్లిలో టిడిపి ఆవిర్భావదినోత్సవ వేడుకలు

– రాష్ట్ర కుంచిటివక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ



**మడకశిర,మార్చి 29,మనంన్యూస్:** మడకశిర మండలం,మెళవాయి పంచాయతీ, జక్కేపల్లి గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావదినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించినట్లు రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్ లక్ష్మీనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా దివంగత మహానేత, అన్నదాత టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.టిడిపి జెండా పథకాన్ని ఎగురవేశారు.కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు,ప్రజలకు స్వీట్స్ పంచిపెట్టారు.అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించిన అనతి కాలంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం సిఎం గా ఎన్టీఆర్ ప్రమాణ స్వీకారం చేయడం ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టరన్నారు.తెలుగు ప్రజల ఆత్మ గౌరవంను ప్రపంచదేశాలకు కీర్తింప జేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందన్నారు.పెద్దాయన బాటలోనే సిఎం చందబాబు నాయుడు రాష్ట్ర అభి వృద్ధికి ఎనలేని కృషిచేస్తున్నారన్నారు.అదే విదంగా రాష్ట్ర మంత్రి యువగళశీ రథసారథి నారా లోకేష్ టిడిపిశ్రేణులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తూ పార్టీమరింతబలోపేతానికిపాటుపడుతున్నార న్నారు.తండ్రి,కుమారుడు సారథ్యంలో నవ్యంధ్ర ప్రదేశ్ రాష్టం స్వర్ణాంధ్ర ప్రదేశ్గా అభివృద్ధి సాధిం చడం ఖాయమనిచైర్మన్ఆకాంక్షించారు.కార్యక్ర మంలో స్థానికమాజీసర్పంచ్,టిడిపిసీనియర్ నాయకుడు నారాయణగౌడ,నాయకులు అధికసంఖ్యలో మహి ళలు, కార్యకర్తలు,అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.



# తెలుగు జాతి ఖ్యాతిని నలుదిశలా చాటిన మహనీయులు ఎన్టీఆర్

▪ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో టీడీపీ పాత్ర మరువలేనిది ▪ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె మార్చి 29 మనంన్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమని ఎమ్మెల్యే బండార శ్రావణి పేర్కొన్నారు .మండలం పరిధి లోని కల్లూరు గ్రామంలో ఉన్న వై.ఎల్.ఆర్. ఫంక్షన్ హాల్లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అధ్యక్షతన, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవ రెడ్డి మరియు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరస నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ప్రారం భంలో టీడీపీ పార్టీ జెండాను నియోజకవర్గ నాయ కులుతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆవి ష్కరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామా రావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యకర్తలుచే నడప బడుతున్నపార్టీ తెలుగుదేశంపార్టీ అని పేర్కొన్నారు. టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయులు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం కలిగి, చట్టసభల్లో అవకాశాలు కల్పించిన ఘనత టీడీపీకిదక్కిందన్నారు. ఎన్టీఆర్ ప్రజల ముంగిటకే పాలన అందించాటానికి మండల వ్యవస్థను ఏర్పాటు, ఆస్తిలో ఆడపడుచులుకు సమాన హక్కులు కల్పించారు. రూ.2 కే కె.జి. బియ్యం ఇచ్చి పేదలకు కడుపునిండా అన్నం తినిపించిన మహానుభావులు ఎన్టీఆర్ అని చెప్పారు. పేద వృద్ధులుకు, వితంతు మహిళలుకు నెల నెల పింఛన్లు పంపిణీ కార్యక్రమంను ఎన్టీఆర్ ప్రవే శపెట్టి, పేదలకుఅండగా నిలిచారు. అంతేకాకుండా పేదలకుపక్కాఇళ్లు నిర్మించే కార్యక్రమం చేపట్టారు. ఇలా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఉమ్మడి రాష్ట్రంలో చేసిన ఘనత టీడీపీ దక్కింది. కోటి మంది పైగా సభ్యత్వాలతో కార్యకర్తలు కలిగి, కార్యకర్తలు సంక్షేమ నిధి ఏర్పాటు కలిగింది టీడీపీ అని పేర్కొన్నారు. జాతీయ టీడీపీ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ యువ నాయ కత్వంలోకార్యకర్తలేఅధినేతలని పార్టీని పటిష్టముగా ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. అనంతరం దశాబ్దాలుగా తెలుగుదేశంపార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన సీనియర్ నాయకులను వారు పార్టీ కోసం చేసిన సేవలను గుర్తుచేస్తూ వారిని సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో రామలింగారెడ్డి, గాండ్ల విశాలాక్షి,మండల కన్వీనర్ పాండు, గేట్ కృష్ణారెడ్డి బాలకృష్ణ గుత్తాహరి 6 మండలాల కన్వీనర్లు, మాజీ జడ్పీటీసీలు,ఎంపీటీసీలు, రాష్ట్ర మరియు జిల్లా స్థాయి నాయకులు, పార్టీ అనుబంధ విభాగ సభ్యులు ,క్లస్టర్,యూనిట్,బూత్ ఇంచార్జిలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# టిడిపి ఉత్తమ మండల పార్టీ అధ్యక్షులుగా జీకే ఈరన్న

– ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు

**రొళ్ల,మార్చి 29,మనంన్యూస్:** రోళ్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా పనిచేస్తున్న జీకే ఈరన్నకి పార్టీ అధిష్టానం ఉత్తమ మండల పార్టీ అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రకటించింది. జీకే ఈరన్న తెలుగుదేశం పార్టీలో చురుకుగా పనిచేస్తూ పార్టీ అధిష్టానం అప్పగించిన కార్యకలాపాలను దిగ్వి జయంగా నెరవేర్చిన నేపథ్యంలో పార్టీ అధిష్టానం అతనిని ఉత్తమ మండల పార్టీ అధ్యక్షులుగా ఎంపిక చేసింది. ఈ మేరకు ఆదివారం మడక శిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు కలసి శాలువా కప్పి,పూలహారం వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, రాష్ట్ర వక్కలిక సాధికారత కన్వీనర్ వీఎం పాండురంగప్ప, సింగల్ విండో అధ్యక్షుడు దాసరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, సింగల్ విండో డైరెక్టర్ భరత్, క్లస్టర్ ఇంచార్జ్ మంజునాథ్ లు కలసి ఘనంగా ఘనంగా సన్మానించారు. ఈ ఈసందర్భంగా కన్వీనర్ జీకే ఈరన్న మాట్లాడుతూ మండలంలోని నాయకులు, కార్యకర్తలు సహకారంతోనే తనకు ఉత్తమ మండల పార్టీ అధ్యక్షులుగా పార్టీ అధిష్టానం గుర్తించడం జరిగిందన్నారు. మండలంలోని నాయకులు కార్య



కర్తలను కలుపుకొని మరింతగా పార్టీ బలోపే తానికి కృషి చేస్తానని అయన తెలిపారు. ముఖ్య మంత్రి చంద్రబాబు, మంత్రి నారాలోకేష్, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్,ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, మండల నాయకులకు, కార్యకర్తలకు మండల పార్టీ అధ్యక్షులు ఈరన్న కృతజ్ఞతలు తెలియజేసారు.

# అంగరంగా వైభవంగా శ్రీ కోదండరామస్వామి ఉట్ల పురుష

– భక్తజనంతో కిటకిటలాడిన నీలకంఠా పురం



**మడకశిర,మార్చి 29,మనంన్యూస్:** నీలకంఠాపురంలోశ్రీరామవేడుకలు నవమి మహోత్సవంలో భాగంగా మూడవ రోజైన ఆదివారం శ్రీ కోదండరామ స్వామి వారి ఉట్ల పరుస అంగరంగా వైభావంగా నిర్వహించారు. నీలకంఠాపురం గ్రామంలో వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయం వద్ద సాయంత్రం గోవిం దాపురం, గంగాలవాయి పాలెం పంచాయతీల



గ్రామాలకు చెందిన ప్రజలు బియ్యం పిండి, బెల్లంతో సెలిమిడి చేసి వాటికి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి స్వామివారికి హారతులు నిర్వహించారు. అనంతరం అక్కడ ఉట్ల పరుష నిర్వహించారు. దాదాపు 20 అడుగుల ఎత్తు గల ఉట్లమానుకు నాలుగు వైపుల టెంకాయలు కట్టి అందులో మూడు టెంకాయలను కింద నుండి యువకులు పోటీ పడి ఒకరిపై ఒకరు ఉట్ల మాను ఎక్కి టెంకాయలు మూడింటిని పీకడానికి పోటీపడ్డారు. కింద నుండి యువకులు ఉట్లమాను ఎక్కుతుండగా పైనుండి బంకమట్టి బురదనీటిని పోస్తుండడంతో వారు పైకి ఎక్కలేక కిందకు జారి పడుతూఉండడానికిచూసి అక్కడ విచ్చేసిన ప్రజలు ।ఆనందోత్సాహాలతోకేరింతలుకొడుతూ వీక్షించారు. ఈ కార్యక్రమం దాదాపు అరగంటకు పైగా సాగి ంది. చివరకు యువకులు పైకెక్కి టె ంకాయలు పీకివేసినతర్వాత వారికి దేవ స్థానములు కమిటి చైర్మన్ డాక్టర్ రఘువీరారెడ్డి కుటుంబ సభ్యులు ప్రో త్సాహక నగదును అందజేశారు. ఈ కార్యక్రమా నికి తిలకించడానికి పెద్ద ఎత్తున గం గలవాయి



పాళ్యం, గోవిందాపురం చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలభారీగాతరలివచ్చారు. రఘువీరారెడ్డి నివాసం నుండి మేళా తాళాతో మహిళలు దీపాలతో ఊరేగి స్వామి వారికి హరతులు అర్పించి తమ మొక్కు బడులు తీర్చుకున్నారు. భారీ ఎత్తున హాజరైన భక్త జనంతో నీలకంఠాపురం కిటకిటలాడటం విశేషం.



# 4వ డివిజన్‌లో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

తొలిసారిగా పార్టీ జెండా కట్ట కట్టి పార్టీ జెండా ఆవిష్కరణ

కీర్తిశేషులు ఎన్ టీ ఆర్ చిత్రపటానికి పాలాభిషేకం




**అనంతపురం,మార్చి 29 మనంన్యూస్ :** అనంతపురం నగరంలోని నాలుగోడివిజన్‌లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 4వ డివిజన్ అధ్యక్షుడు మునగల అనిల్ కుమార్ అధ్యక్షతన యూనిట్ ఇన్చార్జ్ కల్పనరాణి ఆధ్వర్యంలో తొమ్మిదవ క్లస్టర్ ఇన్చార్జ్ కృష్ణం రఘు, కో–క్లస్టర్ ఇన్చార్జ్ చంద్రమౌళి టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాసులు, రమణ సమక్షంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ గత 44 సంవత్సరాలు గా బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ, సామాన్య కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఈ పార్టీదేనని పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు స్థాపించిన పార్టీ ఆశయాలను నారా చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తూ, ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే నారా లోకేష్ నాయకత్వంలో పార్టీకి నూతన ఉత్సాహం వచ్చిందని అన్నారు.ఇక నాలుగో డివిజన్‌లో ఇప్పటివరకు టిడిపి జెండా కట్ట కట్టి జెండాను ఆవిష్కరించడం విశేషమని, అదేవిధంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలతో డివిజన్లో అనేక సేవా కార్యక్రమాలు, డివిజన్ సమస్యలను తెలుసుకొని పరి ష్కరిస్తున్నామని తెలియజేశారు. రాబోయే స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో అన ంతపురం నగరంలో 50 డివిజన్లు కూడా విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా నాలుగో డివిజన్లో తొలిసారిగా జెండా కట్ట ఏర్పాటు చేసి పార్టీ జెండాను ఎగురవేశామని తెలిపారు.అనంతరం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, కీర్తిశేషులు నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పాలాభిషేకం చేసి, కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జులు శ్రావణ్ కుమార్, గీతాంజలి, అనురాధ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగా పాల్గొని విజయవంతం చేశారు.

# ఘనంగా టిడిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం





**అనంతపురం మార్చి 29 మనంన్యూస్ :** తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నిల పడానికి, బడుగుల చేతికి పాల నాధికారం ఇవ్వడానికి, నిరుపేదకు ఆనందంగా జీవించే హక్కును కలిగించడానికి 1982, మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీని స్థాపిస్తు న్నట్టు నందమూరి తారక రామారావు ప్రకటించారని హాస్పిటల్ కమిటీ మెంబర్ నరసింహులు,లవ కుమార్ తెలిపారు. అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు అనంతపురంలోని ఎంపీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ 44 వ్యవస్థాపక దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. 44 ఏళ్లుగా తెలుగు ప్రజల జీవన స్రవంతిలో భాగమైన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నందమూరి తారక రామారావు ని స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన తెలుగు ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూరి,హర్ష, చక్రి, ఆదినారాయణ, సురేష్,సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరవాహనంపై ఊరేగిన జోడి లింగాల సంగమేశ్వర స్వామి



**కూడేరు మార్చి 29 (మనం న్యూస్):** స్థానిక మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి గ్రామోత్సవ ఊరేగింపు కార్యక్రమం కుల సంఘాలు వారిగా ఆదివారం మూడవరోజు ఈడిగ సంఘం వారు ఆధ్వర్యంలో శ్రీ పార్వతీ పరమేశ్వరులను వ్యాస్ర వాహనంపై గ్రామ పురవీధుల గుండా స్వామి వారిని ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా చేపట్టారు. ఉదయం 8 గంటలకే రుద్రాభిషేకం ఏర్పాటు చేసి రాత్రి 8 గంటలకు స్వామివారిని, మేళ తాళాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకొని దేవాలయమునకు శ్రీ సంగమేశ్వర స్వామి వారిని చేరు కుంటారు. ఈ కార్యక్రమంలో సిఐ రాజు గట్టి బందోబస్తు కార్యక్రమాలు తమ సిబ్బందితోఏర్పాటుచేస్తున్నారు.కార్యక్రమంలో ఆలయ అధికారి షాకే రమేష్,, ఆలయ అర్చకుడు మహేష్ స్వామి, ఈడిగ సంఘము వారు మహిళలు, పురుషులుపిల్లలు గ్రామపెద్దలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు సిద్ధాంతని నమ్మిన నాయకుడు మన ఎన్టీఆర్



**నంబులపూలకుంట మార్చి 29 మనం న్యూస్ :** మండల కేంద్రం 44వ తెలుగు దేశం పార్టీ ఆవిర్భా వేడుకల్లో భాగంగా స్థానిక బస్టాండ్ వద్ద పార్టీ జెండా ఎగరవేసి సేవా కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయ కుడు దండే రవి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ 1982 మార్చి 23 స్థాపించడం జరిగింది .స్థాపించిన మొదటి దశలో రాష్ట్ర భవిష్యత్తును మార్చివేసిన నాయకుడు ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన దశలలోని స్థానిక సంస్థలలో మహిళా రిజర్వేషన్, వృద్ధాప్య పెన్షన్, రెండు రూపాయల కిలో బియ్యం, విప్లాత్మకమైన పథకాలు టిడిపి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అంతేకాకుండా పేదలు బడుగు బలహీన వర్గాలకు రాజకీయ రంగ ప్రవేశం కల్పించిన నాయకుడు ఎన్టీఆర్ సమాజమేదేవాలయం ప్రజలే నా దేవుళ్ళు సిద్ధాంతం నమ్మిన నాయకుడు అని తెలిపాడు ఈ కార్యక్రమంలో నాయకులు శివారెడ్డి అంజనప్ప నాయుడు మౌలా సాహెబ్ రవి రెడ్డప్ప గంగాధర్ మొదలైన కార్యకర్తలు పాల్గొన్నారు

# మండల వ్యాప్తంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**చెన్నేకొత్తపల్లి మార్చి 29 మనంన్యూస్ :** రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు చెన్నేకొత్తపల్లి మండల వ్యాప్తంగా తెలుగుదేశంపార్టీ 44వ ఆవిర్భావదినోత్సవంకార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగు దేశంపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదర్శ నాయకుడు నందమూరి తారక రామారావు, దార్శనిక నాయకుడు, ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటాలకుపూలమాలలు వేసి,టిడిపిజెండాలు ఎగం వేయడంజరిగింది. అలాగేఆయా గ్రామాలలోఉన్నతెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు శాలువాలు కప్పి పూల హారములు వేసి సత్కరించడం జరిగింది.





# మీ కోసం కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోండి

- ఈనెల 30వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ
- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్
- రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలి

**అనంతపురం, కలెక్టరేట్ మార్చి 29 మనంన్యూస్ :** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్కఅర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ పరిధిలోని అన్ని ఫిర్యాదుల పరిష్కార అధికారుల కార్యాలయాలలో "మీకోసం టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1100" అనే బ్యానర్‌ను ఏర్పాటు చేయాలన్నారు.ఈనెల 30వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహణ :ఈనెల 30వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ



భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలనిసూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్‌లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావా లన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# కూడేరులో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ సంవత్సరం ఆవిర్భ దినోత్సవం

మండల కన్వీనర్ చోళ సముద్రం మురళి



**కూడేరు మార్చి 29 (మనంన్యూస్) :** ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని కూడేరు మండలం నందు తెలుగుదేశం పార్టీ 44 సంవత్సరాల పూర్తి చేసుకున్న శుభ సందర్భముగా పార్టీ ఆవిర్భా దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా నాయకులతో కలసి ఘనంగా నిర్వహించాలని మంత్రి పయ్యావుల కేశవ్, సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి ఆదేశాల మేరకు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కలగళ్ల రోడ్లోని జాతీయ రహదారి ప్రక్కన తెదేపా జెండా కట్ట దగ్గర నూతన జెండాను ఆవిష్కరించి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి భారీ కేకును కట్ చేసి ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతపార్టీకి కాంగ్రెస్ పార్టీ అరాచకాలను వ్యతిరేకంగా 1982లో స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించా రన్నారు. సినిమా వాళ్లకు రాజకీయాలు ఏం తెలుసు అని ఎన్టీఆర్ ను చూసి ఎగతాళి చేశారన్నారు. కానీ కేవలం 9 నెలలకే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. తెలుగు జాతిని ప్రపంచవ్యాప్తంగాతలెత్తుకునేలా చేసిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. 1994 తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతను భుజస్కందాల మీద వేసుకొని నేటి వరకు దిగ్విజయంగా ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఆ తర్వాత మంత్రి నారా లోకేష్ తెలుగుదేశం పార్టీని దేశంలోనే ఒక శక్తివంతమైన పార్టీగా మార్చారన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం అనుక్షణం ఆలోచిస్తున్నారన్నారు. ఐదు లక్షల ప్రమాద బీమా, అలాగే కార్యకర్తల పిల్లల చదువులు ఇలాంటి అనేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. 2014 నుంచి 19 వరకు రాజధానిగా అమరావతిని చేస్తే ఆ తర్వాత వచ్చిన జగన్మోహన్ రెడ్డి పిచ్చి తుగ్లక్ పాలన చేశారన్నారు. మూడు రాజధానులు అంటూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. కేవలం బటన్లు నొక్కుతూ ప్రజల్ని మభ్యపెడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్లకుండా ఆపేశారన్నారు. ఇప్పుడు మన ఉరవకొండ ఎమ్మెల్యే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి దారితప్పి న ఆర్థిక శాఖను దారిలో తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి వరంవైపు రాష్ట్రం దూసుకు వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మండల కన్వీనర్ మురళి, శివయ్య, బీసీ సెల్ ఉపాధ్యక్షులు మర్రి స్వామి, సింగల్ విండో ప్రెసిడెంట్ జయప్రకాష్ గౌడ్, బాటా వెంకటేష్, బొమ్మయ్య, మాజీ ఎంపిటిసి భాస్కర్ గౌడ్,అంకె ఎర్రి స్వామి, కుమార్ గౌడ్, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు అరవకూరు ప్రసాద్, పుట్టా నరేష్, ఎద్దుల సుధాకర్ నాయుడు, గొల్ల వెంకటేశులు, సర్పంచ్ భర్త చిన్న ఈశ్వరయ్య,కూడేరు గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు, ముట్టాల అక్కలప్ప, అంకె బీమా, రోగన్న గారి నాగరాజు, కలగళ్ల హనుమంతు, నాగిరెడ్డిపల్లి చింతల నాయుడు గంటముక్కల సురేష్, ఎడమల ధనుంజయ, డీలర్లు ఇప్పేరు శివ, శివప్రసాద్ నాయక్ కటిక ఎర్రి స్వామి, ముని, మీనుగా సురేంద్రబాబు వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఉట్లమాను పరుస

- ఉట్ల మాను ఎక్కి రూ.5016 గెలుచుకున్న పెస్సాని నిరంజన్ రెడ్డి



**ఓడి చెరువు,మార్చి 29, మనం న్యూస్:** శ్రీరామనవమి వేడుకల సందర్భంగా మామిళ్ళ కుంట్లపల్లిలో గ్రామస్తులు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉట్లమాను పరుస కార్యక్రమం ఎంతో వైభవంగా సాగింది. బురద మట్టితో ఉన్న ఉట్ల మాను ఎక్కడానికి గ్రామంలోనీ యువకులు ఎంతో ఉత్సాహంతో సుమారు రెండు గంటలకు పైగా బురద మట్టిలో దిగి మాను ఎక్కడానికి శత విధాల ప్రయత్నం చేశారు. చివరకు గ్రామానికి చెందిన పెస్సాని నర్సిరెడ్డి కుమారుడైన యువకుడు పెస్సాని నిరంజన్ రెడ్డి ఉట్లమాను ఎక్కి విజయం సాధించారు. గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉట్లమాను పరస పోటీలను వందలాది మంది జనం ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఉట్లమాను ఎక్కి విజయం సాధించిన పేస్సాని నర్సిరెడ్డి కుమారుడు నిరంజన్ రెడ్డికి గ్రామస్తుల ఆధ్వర్యంలో రూ.5016లను కొత్త భాస్కర్ రెడ్డి కుమారుడు డాక్టర్ విశ్వనాథ్ రెడ్డి ,సంధ్య దంపతులు అందజేశారు. అంతేకాకుండా శ్రీరామనవమి వేడుకలను పునస్కరించుకొని మూడవరోజు అఖండ రామ భజన నిర్వహించి సీతారామ లక్ష్మణులతో పాటు ఆంజనేయుని విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య నీటిలో చక్ర స్నానం చేయించారు. అనంతరం సాయంత్రం సీత రామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహాలతో ఊరేగింపుగా ఇంటింటికి వెళ్లి దర్శనమిస్తారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు అందుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. మూడు రోజులుగా గ్రామంలో జరుగుతున్న శ్రీరామనవమి వేడుకల సందర్భంగా అఖండ రామ భజన తో పాటు గ్రామానికి చెందిన మల్లూరి కృష్ణారెడ్డి ,జయరాం నాయుడు ,కొత్త రామచంద్రారెడ్డి ,గౌడ్ ,నారాయణ , అక్కులప్పల చే కోలాటం పాటలు వినిపించారు , హార్మోనిస్టు ఎద్దుల హనుమంతు రెడ్డి తబలా పెస్సాని రామిరెడ్డి వాయించారు. మహిళలు గ్రామీణ క్రీడలు జానపద గేయాల ఆలాపన చేశారు. ఈ వేడుకల సందర్భంగా యువకులు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో తొలి రోజు చింత కృష్ణారెడ్డి ,రెండవ రోజు ఎద్దుల మనోహర్ రెడ్డి ,మూడవరోజు ఎద్దుల కృష్ణారెడ్డి కుమారుడు జైపాల్ రెడ్డి,ప్రేమానంద రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో గ్రామంలో ఎంతో స్నేహపూర్వకంగా ఐక్యమత్యంతో శ్రీరామనవమి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించడంతో గ్రామంలో ఎన్నడూ లేని విధంగా మంచి పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి మామిళ్ళకుంట్లపల్లి పంచాయతీకి చెందిన గ్రామ ప్రజలు , రామభక్తులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మీ గోత్రం యొక్క నిజమైన శక్తిని మీకు తెలుసా?

■ ఇది ఒక ఆచారం కాదు మూఢనమ్మకం కాదు ■ ఇది మీ ప్రాచీన కోడ్.



**మడకశిర,మార్చి 29,మనంన్యూస్:** ఈ థ్రెడ్‌ను పూర్తిగా చదవండి ఇది మీ గతాన్ని అర్థం చేసుకోవడానికి ఎంతో అవసరం.గోత్రం అనేది మీ ఇంటి పేరు కాదు. ఇది మీ ఆత్మిక డిఎన్ఏఅవును, చాలా మందికి తమ గోత్రం కూడా తెలియదు. పూజలో పండితుడు ఏదో చెబుతాడు అని అనుకుంటాం. కానీ ఇది అంత తేలిక కాదు.మీ గోత్రం అంటే మీరు ఏ ఋషి యొక్క మనస్సుకు, ఆలోచనలకు, శక్తికి, జ్ఞానానికి అనుసంధానమయ్యారు అన్నదే.ప్రతి హిందువును ఒక ఋషి వరకు ఆధ్యాత్మికంగా అనుసంధానించవచ్చు. ఆ ఋషి మీ రక్త సంబంధి కాకపోయినా, ఆత్మ సంబంధి.గోత్రం అనేది కులం కాదు.ఇప్పటి కాలంలో ఇది ఎక్కువగా గందరగోళంగా మారింది. గోత్రం అంటే బ్రాహ్మణుడు, క్షత్రియుడు, వైశ్య, శూద్రుడు అన్న భావన తప్పు భావన.గోత్ర వ్యవస్థ కులాలకు ముందే ఉంది. ఇది ఒక విద్యాపరమైన గుర్తింపు. ఋషులు తమ విద్యార్థులకు గోత్రం ఇచ్చేవారు అది విద్య ద్వారా సంపాదించేది.అందువల్ల, గోత్రం అనేది శక్తి గుర్తింపు కాదు జ్ఞానం గుర్తింపు.ప్రతి గోత్రం ఒక మహాఋషి నుండి వస్తుంది.మీరు వశిష్ఠ గోత్రానికి చెందినవారై ఉంటే మీరు వశిష్ఠ మహర్షి మానసిక వారసత్వాన్ని కలిగి ఉన్నవారు. ఆయన రాముడి గురువు, దశరథుడి సలహాదారు కూడా.భరద్వాజ గోత్రం అంటే వేదాల రచనలో భాగం, యుద్ధ విద్యలో నిపుణులైన ఋషి వారసత్వం.మొత్తం 49 ప్రధాన గోత్రాలు ఉన్నాయి ప్రతి గోత్రం ఒక విశిష్ఠ రంగంలో నిపుణులైన ఋషికి సంబంధించినది.ఎందుకు పెద్దలు ఒకే గోత్రం మధ్య వివాహాన్ని నిషేధించారు?ఇది జనరల్ స్కూల్లో చెప్పే విషయం కాదు.గోత్రం వంశ పరంపరలో పురుషుల ద్వారా వెళ్తుంది. అంటే, ఇద్దరూ ఒకే గోత్రానికి చెందినవారైతే, వారు జన్యుపరంగా దగ్గర బంధువులే. దీని వల్ల పిల్లల్లో శారీరక, మానసిక లోపాలు వచ్చే అవకాశం ఉంటుంది.గోత్ర వ్యవస్థ ప్రాచీన భారతీయ జన్యుపరమైన విజ్ఞాన శాస్త్రం.గోత్రం మీ మానసిక ప్రోగ్రామింగ్ కొంతమంది జన్మతః తత్త్వవేత్తలు. కొంతమందికి ఆధ్యాత్మికత పట్ల ఆకర్షణ. కొంతమంది సహజంగా ధైర్యవంతులు. ఇదంతా ఎందుకు?మీ గోత్ర ఋషి యొక్క మానసిక ఫ్రీక్వెన్సీ ఇంకా మీలో పనిచేస్తోంది. ఋషి యోధుడైతే, మీలో ధైర్యం ఉంటుంది. ఔషధ ఋషి అయితే, ఆయుర్వేదం అంటే మక్కువ ఉంటుంది.విద్యను కూడా గోత్రాన్ని బట్టి తీసుకునే వారుప్రాచీన గురుకులాల్లో విద్యార్థికి మొదటి ప్రశ్నే: బేటా, నీ గోత్రం ఏంటి?ఎందుకంటే అది విద్యార్థి నేర్చుకునే శైలిని, ఇతని బలాల్ని తెలిపేది. అత్రి గోత్రం వారు ధ్యానం, మంత్రాల్లో శ్రేష్ఠత పొందేవారు. కశ్యప గోత్రం వారు ఔషధ విజ్ఞానంలో.బ్రిటిష్ తక్కువగా చూశారు. బాలీవుడ్ నవ్వించింది. మనం మర్చిపోయాం.బ్రిటిష్‌లు వచ్చాక గోత్రం వ్యవస్థను అర్థం చేయక పోయారు. దాన్ని మూఢనమ్మకం అని పేర్కొన్నారు. బాలీవుడ్ దాన్ని సరదాగా తీసుకుంది. ఇలా మనం పిల్లలకు చెప్పడం మానేశాం. 10,000 సంవత్సరాల వ్యవస్థ 100 ఏళ్లలో కరిగిపోతుంది.మీ గోత్రం తెలియకపోతే మీరు ఆత్మిక మ్యాప్‌ను కోల్పోతారు. ఇది మీ ఆధ్యాత్మిక జీపీఎస్. సరైన మంత్రంసరైన పూజా విధానంసరైన ధ్యానంసరైన వివాహంసరైన ఆధ్యాత్మిక మార్గం ఇవి అన్నీ గోత్రం ఆధారంగా తెలుసుకోవచ్చును.పూజలో గోత్రం చెబుతారు అంటే అది ఒక శక్తివంతమైన కాల్‌పూజ ప్రారంభంలో "సంకల్పం"లో మీ గోత్రాన్ని చెప్పడం వల్ల మీ ఋషి యొక్క ఆత్మశక్తి పూజలో చేరుతుంది. అదే వాక్యం: భరద్వాజ గోత్రన్విత శ్రీనివాసుడిగా నేను ఈ పూజను శ్రద్ధతో చేయుచున్నాను.ఆలస్యం కాకముందే మీ గోత్రాన్ని పునరుద్ధరించండితల్లిదండ్రులను అడగండితాతమామల వద్ద తెలుసుకోండిరిసెర్చ్ చేయండిమీ పిల్లలకు చెప్పండిగర్వంగా ఉంచండిమీరు పుట్టింది 1990లో కావచ్చు. కానీ మీలో ప్రవహిస్తున్న జ్ఞానం కృతయుగం నాటి ఋషులది.గోత్రం మీ ఆత్మకు పాస్‌వర్డ్ మనం డబ్బ్యూఐ ఎఫ్ఐ పాస్‌వర్డు గుర్తుపెట్టుకుంటాం. కానీ మన ఆత్మ పాస్‌వర్డ్ అయిన గోత్రాన్ని మర్చిపోతాం మీ మనశ్శక్తి, కర్మ, జ్ఞానం ఇవన్నీ గోత్రంతో అనుసంధానంగా ఉంటాయి.వివాహం తర్వాత స్త్రీలు గోత్రం మారతారా?లేదు. గోత్రం వై క్రోమోసోమ్ ద్వారా వస్తుంది అంటే పురుషుల ద్వారా. స్త్రీలు తమ తండ్రి గోత్రాన్నే శ్రాద్ధాల్లో ఉంచుతారు.అందుకే, స్త్రీ గోత్రం మారదు అది ఆమెలో శాశ్వతంగా ఉంటుంది. దేవతలు కూడా గోత్ర నియమాలను అనుసరించారు.రాముడి వివాహం సమయంలో:రాముడు: ఇక్ష్వాకు వంశం, వశిష్ఠ గోత్రంసీత: జనకుని కూతురు, కశ్యప గోత్రంఇంత పవిత్రమైనది గోత్ర వ్యవస్థ.గోత్రం మరియు ప్రారబ్ధ కర్మకొంతమంది పిల్లలు చిన్ననాటి నుంచే ప్రత్యేకమైన అలవాట్లు కలిగి ఉంటారు. ఇది వారి ప్రారబ్ధ కర్మ మరియు గోత్రం వల్ల. ఋషులు తమకు ప్రత్యేకమైన కర్మ బీజాలు కలిగి ఉన్నారు మీలోనూ అలాంటి ప్రభావాలు ఉంటాయి.ప్రతి గోత్రానికి ప్రత్యేక మంత్రాలు, దైవాలు ఉంటాయి.మీ గోత్రానికి సరిపోయే మంత్రాన్ని ఉపయోగించకపోతే, ఫలితం తక్కువగా ఉంటుంది.సరైన మంత్రం + మీ గోత్ర శక్తి 10× శక్తివంతమైన ఆధ్యాత్మిక అనుభవం.గోత్రం గందరగోళంలో ఉన్నప్పుడు ఆత్మదీపం మీరు దారి తప్పినట్టు అనిపిస్తే, మీ గోత్రం ఋషిపై ధ్యానం చేయండి. ఆ ఋషి ఏ ఆలోచనల్లో జీవించాడో, అదే శక్తి మీలో ఉంది.గొప్ప రాజులు గోత్రాన్ని గౌరవించేవారుచంద్రగుప్త మౌర్యుడు నుండి శివాజీ మహారాజ్ వరకురాజకార్యాలలో కూడా గోత్ర జ్ఞానం ఆధారంగా నిర్ణయాలు తీసుకునేవారు.గోత్రం లేని పాలన అంటే రీడులేని శరీరం లాంటిది.గోత్ర వ్యవస్థ స్త్రీ రక్షణ విధానంపురాతన కాలంలో గోత్రం ఆధారంగా స్త్రీలను వారి వంశానికి తిరిగి గుర్తించగలిగేవారు.దీన్ని మూఢనమ్మకం అనడం కాదు ఇది ఒక జ్ఞాన శాస్త్రం.ప్రతి గోత్రం విశ్వంలో ప్రత్యేక పాత్రఋషులు తమ తమ విధులను నిర్వర్తించేవారు: ఆరోగ్యాన్ని రక్షించడంనక్షత్రాలను పరిశీలించడంధర్మాన్ని స్థాపించడంన్యాయాన్ని నిర్మించడంమీ గోత్రం ఈ పాత్రలలో ఒకదానిని కలిగి ఉంటుంది.ఇది మతం కాదు ఇది మీ అసలైన గుర్తింపుమీరు మతసంబంధమైనవారు కాకపోయినా, ఆధ్యాత్మికతను అనుసరించకపోయినా గోత్రం మీ ఆత్మ సంబంధిత గుర్తింపు.మీరు నమ్మాల్సిన అవసరం లేదు. గుర్తుంచుకోవాలి.చివరి మాటలు:మీ పేరు ఆధునికం కావచ్చు. మీ జీవితం గ్లోబల్ కావచ్చు. కానీ మీ గోత్రం శాశ్వతం.మీరు దీన్ని పట్టించుకోకపోతే మీకు సొంతంగా మీరు ఎవరో తెలియని నదిలా అవుతారు.గోత్రం అనేది మీ గతం కాదు. అది భవిష్యత్తులో జ్ఞానాన్ని తెరవే పాస్‌వర్డ్..బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య మరియు శూద్ర: సనాతన ధర్మం యొక్క నాలుగు దిక్కులు, ఒకే తేజస్సు (సమగ్రమైన వ్యాసం ఐక్యత యొక్క శక్తిని చాటేది, భిన్నత్వంలో ఏకత్వాన్ని తెలిపేది)ధర్మం యొక్క సారాంశం సమ్మేళనం, విచ్ఛేదనం కాదు. వేల సంవత్సరాల ప్రస్థానం కలిగిన సనాతన ధర్మం కేవలం జీవన విధానాన్ని నేర్పడమే కాకుండా, ఆత్మలను అనుసంధానించే అద్భుతమైన మార్గాన్ని చూపింది. వర్ణ వ్యవస్థ యొక్క అంతరార్థాన్ని లోతుగా పరిశీలిస్తే బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులు కేవలం కులాలు కావు, అది సమాజంలోని విభిన్న కర్తవ్యాల యొక్క సుందరమైన అమరిక. ఇది పుట్టుకతో వచ్చినది కాదు, కర్మలతో, స్వభావంతో ముడిపడిన వ్యవస్థ. నలుగురు వర్ణాలు ఒకే దేహంలోని భిన్న భాగాలు ఈ నాలుగు వర్ణాలను మన పురాణాలు ఒకే విరాట్ పురుషుని (సమస్త సృష్టికి అధిపతి) శరీరంలోని విభిన్న భాగాలతో పోల్చాయి.బ్రాహ్మణుడు: విరాట్ పురుషుని ముఖం వంటివాడు జ్ఞానాన్ని ప్రసరించే మెదడు, వివేకంతో మార్గనిర్దేశం చేసేవాడు. సమాజానికి విద్యాదానం చేసేవారు, ధర్మశాస్త్రాలు బోధించేవారు. క్షత్రియుడు: విరాట్ పురుషుని భుజాల వంటివాడు ధర్మాన్ని రక్షించేవి, నీతిని కాపాడే ధీరులు. వీరు సమాజాన్ని దుష్టశక్తుల నుండి రక్షిస్తారు, న్యాయాన్ని పరిపాలిస్తారు.వైశ్యుడు: విరాట్ పురుషుని ఉదరం వంటివాడు సమృద్ధిని పెంపొందించేది, వ్యాపారంతో అభివృద్ధిని చేకూర్చేవారు. వీరు సంపదను సృష్టించి, సమాజ శ్రేయస్సు కోసం పంపిణీ చేస్తారు. శూద్రుడు: విరాట్ పురుషుని పాదాల వంటివాడు – సేవతో అందరినీ నిలిపేవి, శ్రమతో సమాజానికి ఆధారమిచ్చేది. వీరు సమాజానికి అవసరమైన సేవలను అందిస్తూ, అందరికీ అండగా నిలుస్తారు. తల లేకుండా శరీరం నిలువగలదా?భుజాలు లేకుండా శక్తి ఉంటుందా? ఉదరం నిండకుండా జీవం ఉంటుందా? పాదాలు లేకుండా గమ్యం చేరుకోగలమా? లేదు కదా!అదే విధంగా, సనాతన ధర్మంలోని ఈ వర్ణ వ్యవస్థ పరస్పర సహకారం మరియు అవసరాల యొక్క గొప్ప సమన్వయాన్ని తెలుపుతుంది, అంతేకానీ ఇది శ్రేష్ఠతను చూపించే విభజన కాదు. ప్రతి వర్ణం సమాజానికి అత్యవసరం. విద్వేష బీజాలు ఎక్కడ నుండి వచ్చాయి? నేడు సనాతన ధర్మాన్ని వేరు చేసేదిగా చిత్రీకరించేవారు, దాని యొక్క లోతైన అర్థాన్ని గ్రహించలేకపోయారు లేదా స్వార్థపూరిత రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నారు. కొందరు తమను అంబేద్కర్ అనుచరులుగా చెప్పుకుంటూ విద్వేషాన్ని వ్యాప్తి చేస్తున్నారు, మరికొందరు మత దురభిమానాన్ని పెంచి పోషిస్తున్నారు. వీరందరూ కలిసి సనాతన ధర్మాన్ని అపఖ్యాతిపాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. భీమ్‌రావ్ అంబేద్కర్ స్వయంగా రామాయణాన్ని అధ్యయనం చేశారని, భగవద్గీత యొక్క సారాంశాన్ని గ్రహించారని, అందుకే ఆయన ఇస్లాం లేదా క్రైస్తవాన్ని కాకుండా బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారని వారు ఎప్పటికీ చెప్పరు. ఆయన సామాజిక న్యాయం కోసం పోరాడారు, కానీ ధర్మాన్ని విచ్ఛిన్నం చేయాలని కోరుకోలేదు. ఐక్యతే సనాతన ధర్మం యొక్క జీవనాడి సనాతన ధర్మం ఎల్లప్పుడూ ఐక్యత, ప్రేమ, మరియు సమానత్వాన్ని బోధించింది. మన ఇతిహాసాలు, పురాణాలు దీనికి ఎన్నో ప్రత్యక్ష ఉదాహరణలు.శ్రీరాముడు ఒక శూద్ర మహిళ అయిన శబరి ఇచ్చిన ఎంగిలి పండ్లను ప్రేమతో స్వీకరించాడు ఇది కేవలం పండ్లు తినడం కాదు, అది కుల భేదాలను తుడిచిపెట్టే ప్రేమ బంధం. భక్తికి, ప్రేమకు కులం, వర్ణం అడ్డు కాదని నిరూపించాడు.శ్రీకృష్ణుడు, అప్పటి సమాజంలో తక్కువ కులంగా భావించబడిన విదురుని ఇంట్లో ఆనందంగా భోజనం చేశాడు న హి వై శూద్ర రాజానం, నైవ వైశ్యం న శూద్రకం (మహాభారతం) అని చెప్పి, హృదయం శుద్ధంగా ఉంటే ఏ కులమైనా గొప్పదే అని చాటాడు.మహాభారతంలో విదురుడు ధర్మజ్ఞానానికి ప్రతీకగా నిలిచాడు. ఆయన ధృతరాష్ట్రునికి, పాండవులకు ఇచ్చిన ఉపదేశాలు అద్భుతమైనవి. ఇది పుట్టుకతో కాక, జ్ఞానంతోనే గౌరవం వస్తుందని నిరూపిస్తుంది.శబరి, గుహుడు వంటి భక్తులను శ్రీరాముడు ఆదరించడం, హనుమంతుడు వంటి వానరుడిని తన అత్యంత ప్రియమైన భక్తునిగా స్వీకరించడం ఇవన్నీ సనాతన ధర్మంలో మానవత్వం, భక్తి, మరియు సేవలకే ప్రాధాన్యత ఇస్తారని చూపుతాయి.ఛత్రపతి శివాజీ మహారాజ్ తన రాజ్యంలో బ్రాహ్మణులు, మరాఠాలు, ముస్లింలు మరియు శూద్రులను సమానంగా ఆదరించాడు సమైక్య పాలనకు ఆదర్శంగా నిలిచాడు. ఆయన సైన్యంలో అన్ని వర్గాల వారికి స్థానం కల్పించారు, వారి సామర్థ్యాలనే పరిగణనలోకి తీసుకున్నారు.సంత రవిదాస్ (శూద్రుడు), కబీర్ (ముస్లిం నేత), తులసిదాస్ (బ్రాహ్మణుడు), నామ్‌దేవ్ (తెరజిప్ప) , మీరాబాయి (రాజపుత్ర స్త్రీ) వంటి ఎందరో మహానుభావులు జాతి పాతి పూచే నహి కోయి (కులమత భేదాలు అడగరు) అని గొంతెత్తి చాటారు భక్తి మార్గంలో అందరూ ఒక్కటే అని నిరూపించారు. వారి భక్తి ఉద్యమాలు కులాల సరిహద్దులను చెరిపివేశాయి.ఋషి విశ్వామిత్రుడు ఒక క్షత్రియుడై ఉండి కూడా తన తపస్సు ద్వారా బ్రహ్మజ్ఞానిగా మారాడు. ఇది వర్ణం కర్మను బట్టి మారుతుందని, పుట్టుకను బట్టి కాదని తెలియజేస్తుంది. వాల్మీకి మహర్షి, పుట్టుకతో బోయవాడైనప్పటికీ, తన తపస్సు మరియు జ్ఞానంతో బ్రహ్మఋషిగా మారి, రామాయణం వంటి మహాకావ్యాన్ని రచించాడు. ఇది మానవుని అంతర్గత శక్తికి, పరివర్తనకు గొప్ప ఉదాహరణ. సనాతన ధర్మం యొక్క మహత్తరమైన సూక్తులు: వసుధైవ కుటుంబకం ఈ భూమండలం అంతా ఒకే కుటుంబం. ఇది కేవలం మాట కాదు, మన జీవన విధానానికి మూలం.ఏకం సత్ విప్రాః బహుధా వదంతి సత్యం ఒక్కటే, జ్ఞానులు దానిని వివిధ రకాలుగా వివరిస్తారు. ఇది భగవంతుని ఏకత్వాన్ని, మత సామరస్యాన్ని తెలియజేస్తుంది.సర్వే జన సుఖినో భవంతు అందరూ సుఖంగా ఉండాలి. ఈ భావనే సనాతన ధర్మం యొక్క మూల స్తంభం.ముగింపు:సనాతన ధర్మంలోని నాలుగు వర్ణాలు (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య మరియు శూద్రులు ఉన్నత లేదా నీచ భావనలను కలిగించే గోడలు కావు, అవి సమాజం యొక్క అభివృద్ధికి నిర్దేశించిన కర్తవ్యాల యొక్క మెట్లు. కాలక్రమేణా వచ్చిన కొన్ని దురాచారాలను సనాతన ధర్మం కాదు, మానవుల స్వార్థం సృష్టించింది. ఈ రోజు మనం ఈ ఐక్యత యొక్క శక్తిని గుర్తించాలి, తప్పుడు ప్రచారం చేసే వారి ఉచ్చు నుండి బయటపడాలి, గర్వంగా ప్రకటించాలి మేము సనాతనులం, మా ధర్మంలో ప్రతి ఒక్కరికీ స్థానం ఉంది!మన పూర్వీకులు అందించిన ఈ జ్ఞాన సంపదను కాపా డుకుంటూ, సమైక్య సమా జాన్ని నిర్మించేందుకు కృషి చేద్దాం.






**సమాచార సేకరణ:**
**కె.సిద్దేశ్ కుమార్**
**సీనియర్ జర్నలిస్టు,**
**తమ్మడేపల్లి అమరాపురం మండలం.**

## టిడిపితో అణగారిన వర్గాల సాధికారత

**నార్పల మార్చ్ 29 మనంన్యూస్ :** మండల కేంద్రంలో టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసా నాయుడు సారథ్యంలో టిడిపి శ్రేణులు టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాయి. టిడిపి వ్యవ స్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రాముని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఆలం వెంకట నరసా నాయుడు మాట్లాడుతూ తరతరాలుగా వివక్షతకు గురైన ఎస్సి, ఎస్టి, బీసీ, మైనారిటీ, మహిళల సాధికారతకు నందమూరి తారక రాముడు కృషి చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిన మొట్టమొదటి ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ జిల్లా నాయకులు షేక్ జాఫర్ వలి, సాగునీటి సంఘాల అధ్యక్షులు ఆలం నాగార్జున నాయుడు, కేశేపల్లి నాగేంద్ర యాదవ్, పూజారి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.





# తెలుగుదేశంతోనే సుస్థిర పాలన సాధ్యం

## పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభలో ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం మార్చి 29 మనంన్యూస్,** తెలుగుదేశం పార్టీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుండి వినాయక సర్కిల్, లక్ష్మీ బజార్ మీదుగా మద్దానేశ్వర స్వామి కళ్యాణ మండపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మద్దానేశ్వర స్వామి కళ్యాణ మండపంలో పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చడమే లక్ష్యంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రారం భించిన పార్టీ, పేదల అభ్యున్నతి కోసం పాటుపడుతోందన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ఆచరణీయమన్నారు. ఎన్టీఆర్ అనంతరం ఆయన ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనసాగిస్తున్నారన్నారు. ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు అమోఘమన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి మొదలు కొని పోలవరం లాంటి బహుళార్ధక సాధక ప్రాజెక్టును అత్యంత వేగంగా ముందుకు తీసుకెళ్లడం జరుగుతోందన్నారు. యువతకు భారీ ఎత్తున ఉద్యోగ, ఉపాధి కల్పనకు ప్రత్యేక కార్యాచరణ తో ముందుకు వెళుతున్నారన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాలు, మహిళలు, యువజనులు, ఎస్సీ, మైనార్టీలు, గిరిజనుల వంటి అట్టడుగు వర్గాలను అక్కున చేర్చుకుని రాజకీయాల్లో వారందరికీ సమున్నత స్థానం కల్పించి ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించి అనేకమంది మహిళలు, బీసీలకు రాజకీయాల్లో తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పిస్తూ పేదల పార్టీగా ప్రజల్లో చెరగని ముద్ర వేసుకుందన్నారు. మహిళా శక్తిని దేశానికి చాటి చెప్పి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో 44 ఏళ్ల నుండి ఒక ప్రవాహంలా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందన్నారు. కొత్త నియోజకవర్గాల ఏర్పాటు నేపథ్యంలో... రాయదుర్గం నియోజకవర్గానికి చెందిన కొన్ని ప్రాంతాలు విడిపోవచ్చని తెలియజేశారు. అయితే పార్టీ కోసం పనిచేస్తున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోనన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నెముకగా నిలబడిన రాయదుర్గం కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. జెండా పట్టుకున్న ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుంటామని భరోసా ఇచ్చారు.రాయదుర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తా.. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ప్రకటించారు. భైరవానితిప్ప ప్రాజెక్టుకు జీడిపల్లి నుండి కృష్ణా జలాల తరలింపు పథకం మొదలు, మాల్యం బ్రాంచ్ కాలువ ద్వారా 15 వేల ఎకరాల ఆయకట్టుకు, ఆవులదట్ల బ్రాంచ్ కాలువ ద్వారా మరో పదివేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు తెప్పించే దిశగా పనులు వేగవంతమయ్యాయన్నారు. రాష్ట్రం తీవ్రమైన ఆర్థికఇబ్బందుల్లో సతమతమవుతున్నప్పటికీ, రాయదుర్గం నియోజకవర్గానికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి అనుమతులు మంజూరు చేస్తున్నారన్నారు. వెనుకబడ్డ ఈ ప్రాంత ప్రజల పట్ల ఆయనకున్న ప్రేమ, అభిమానం, తన పట్ల ఉన్న నమ్మకంతో అనేక పనులు చేపడుతున్నామన్నారు. రూ.390 కోట్ల వ్యయంతో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీటిని అందించే కార్యక్రమానికి త్వరలో శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం చేస్తున్న పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో వెనుకబడ్డామని అభిప్రాయపడ్డారు. యువత రాజకీయాల్లోకి వచ్చి పార్టీ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాయదుర్గం నియోజకవర్గంలో పసుపు జెండాను మరింత ఎత్తుకు ఎగురవేయాలని కోరారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యతని గుర్తుచేశారు. 2047 నాటికి రాష్ట్ర అభివృద్ధిని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాగిస్తున్న కృషిలో తామంతా భాగస్వాములైనందుకు ఎంతోగర్వపడుతున్నామనిఎమ్మెల్యే కాలవ పేర్కొన్నారు.



అత్యంత వైభవోపేతంగా పచ్చ జెండా పండుగ... నియోజకవర్గంలోని గ్రామగ్రామానా, వాడవాడలా పచ్చ జెండా పండుగ ఆదివారం అత్యంత ఉత్సాహంగా సాగింది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలను స్మరిస్తూ, తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీకగా కార్యకర్తలు ఈ వేడుకను జరుపుకున్నారు. రాయదుర్గం పట్టణంలోని బళ్లారి రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుండి వినాయక సర్కిల్, లక్ష్మీ బజార్ మీదుగా మద్దానేశ్వర స్వామి కళ్యాణ మండపం వరకు బైక్ ర్యాలీగా వెళ్ళి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపడంతో పాటు రాబోయే రాజకీయ సవాళ్లకు సిద్ధమనే సంకేతాలిచ్చాయి. వివిధ గ్రామాల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏకతాటిపైకి వచ్చి జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొనడం పార్టీ పటిష్టతకు నిదర్శనంగా నిలిచింది. ఈసారి వేడుకల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనడం, భారీ ఎత్తున బైక్ ర్యాలీకి తరలిరావడం నియోజకవర్గంలో పార్టీ భవిష్యత్తుపై భరోసానిచ్చింది. రాయదుర్గం కోటలో పసుపు జెండా రెపరెపలాడటం ద్వారా ప్రత్యర్థి వర్గాలకు తమ బలాన్ని, పట్టును మరోసారి చాటి చెప్పారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యం అనే నినాదంతో, ఈ ఆవిర్భావ దినోత్సవాన్ని ఒక విజయ సంకల్ప దినంగా కార్యకర్తలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల పార్టీ అధ్యక్షులు కురుబ హనుమంతు, కాలవ సన్నన్న, వన్నారెడ్డి, కాదలూరు మోహన్ రెడ్డి, బలరామి రెడ్డి, కార్పొరేషన్ డైరెక్టరులు నాగల్లీ రాజు, పోరాళ్ల పురుషోత్తం,జిల్లా ఉపాధ్యక్షుడు లాలేప్ప, అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు,కెపి దొడ్డి నాగరాజు, మాజీ కౌన్సిలర్లు టశీకశాల హనుమంతు,కడ్డిపూడి మహబూబ్ బాషా, ప్రశాంతి, బండి భారతి, సుమలత, భలే నాగమణి,భలేశంకర్,ధనార్జన, కేశవ రెడ్డి, ఎస్.కె మల్లికార్జున,క్లస్టరు ఇంచార్జి తలారి గంగాధర్, నాగరాజు, నరేంద్ర,గౌనభావి రమేష్, గుద్దిటి లోకేష్, పైతోట అంజి, కొండాపురం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనే చంద్రబాబు లక్ష్యం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- పసుపు జెండా మోసిన వారికే ప్రాధాన్యం
- మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వాలే రావాలి
- కూటమి నాయకులను కలుపుకుపోవాలి
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలి
- పెనుకొండ వాసులు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటా
- టీడీపీ ఆవిర్భావ దినోత్సవ సభలో మంత్రి సవిత



**పెనుకొండ మర్చి 29 మనం న్యూస్ :** ఎన్టీఆర్ ఆశయ సాధనే సీఎం చంద్రబాబు మంత్రి లోకేష్ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వాలే రాష్ట్రంలో వచ్చేలా కార్యకర్తలందరూ పనిచేయాలని, కూటమిలోని ఇతర పార్టీలతో కలుపుకుపోవాలని పిలుపునిచ్చారు.టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్స వేడుకలు పెనుకొండలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ సర్కిల్ అన్న నందమూరి తారకరామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, టీడీపీ ఆవిర్భావం నుంచి ప్రజా సంక్షేమానికి పార్టీ కార్యకర్తలు నిబద్ధత, నిజాయితీతో పనిచేస్తున్నారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో అన్నఎన్టీఆర్ ఇదే రోజు టీడీపీని స్థాపించారన్నారు. నాడు ఒక్కరితో ప్రారంభమైన ప్రయాణం నేడు కోటి మందితో అతి పెద్ద కుటుంబంగా టీడీపీ ఆవిర్భవించిందన్నారు. సీఎం చంద్రబాబు మంత్రి లోకేష్ నేతృత్వంలో టీడీపీ మరింత బలోపేతమైందన్నారు. 5 ఏళ్ల జగన్ పాలనలో ఎన్ని కేసులు పెట్టిన, ఎంత వేధించినా టీడీపీ కార్యకర్తలు భుజాన ఉన్న పసుపు జెండాను దించని యోధులని మంత్రి సవిత కొనియాడారు.

కష్టపడిన కార్యకర్తను పార్టీ విస్మరించదు...టీడీపీకి పార్టీ కార్యకర్తలే వెన్నుముక అని, పార్టీ అభ్యున్నతి కోసం కష్టించి పనిచేసిన వారిని అధిష్టానం ఎప్పుడూ విస్మరించబోదని మంత్రి సవిత స్పష్టంచేశారు. పార్టీ బలోపేతానికి కృషిచేసిన వారందరికీ పదవులు తప్పనిసరిగా వరిస్తాయన్నారు. పీక మీద కత్తి పెట్టి బెదిరించినా భయపడకుండా జై చంద్రబాబు, జై టీడీపీ అంటూ ప్రాణత్యాగం చేసిన చంద్రయ్య మనకు స్ఫూర్తి అని అన్నారు. కూటమి ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతం చేపడుతోందన్నారు. వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపైనా, నాయకుడిపైనా ఉందని మంత్రి సవిత స్పష్టంచేశారు.

మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వాలే రావాలి..ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అసమర్థ పాలన వల్ల రాష్ట్రం అస్తవ్యస్తమైందని మంత్రి సవిత మండిపడ్డారు. చివరికి ఏపీకి రాజధాని కూడా లేకుండా పోయిందన్నారు. మరోసారి సీఎం చంద్రబాబు అధికారంలోకి రావడంతో, రాజధాని అమరావతి పనులు ఊపందుకున్నాయన్నారు. రాజధానిని భవిష్యత్తులో మరెవరూ కదపకుండా ఉండేలా అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి పంపామన్నారు. కూటమి నాయకులను టీడీపీ శ్రేణులు కలుపుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వాలే అధికారంలోకి మళ్లీ మళ్లీ రావాలన్నారు. కష్టకాలంలో సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అండగా నిలిచారన్నారు. ఏపీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేలా ప్రధాని నరేంద్రమోడి వెన్నుదన్నుగా నిలుస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

మీ నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తా...పెనుకొండలో జరిగిన అభివృద్ధి అంతా టీడీపీ ప్రభుత్వాలు, ఎమ్మెల్యేలు ఉన్న సమయంలోనే జరిగినవని మంత్రి సవిత తెలిపారు. అయిదేళ్ల వైసీపీ పాలనలో పెనుకొండలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. వైసీపీ వలస పక్షులు దోచుకోవడమే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు. కేవలం 22 నెలల కాలంలో పెనుకొండ నియోజక వర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పీఆర్ డిపార్ట్ మెంట్ ద్వారా రూ.72 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించామన్నారు.నియోజకవర్గ వ్యాప్తంగా పరిశుద్ధమైన తాగునీటి సరఫరా కోసం గ్రామీణ నీటిపారుదల విభాగం ద్వారా రూ.32కోట్లతోఓవర్‌హెడ్‌ట్యాంకులు నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికే కొన్ని పూర్తయ్యాయని, మరికొన్ని పనులు జరుగుతున్నాయని తెలిపారు. హెచ్ఎన్ఎస్ పథకం ద్వారా రూ.3 కోట్లు, విద్యా శాఖ ద్వారా రూ.8.40 కోట్లు





వెచ్చించామన్నారు. రూ.18 కోట్లతో రొద్దంలో ఎంజేపీ గురుకుల పాఠశాలను నిర్మిస్తున్నామన్నారు. పరిగిలో బీసీ హాస్టల్, సోమందేపల్లిలో బాలిక హాస్టల్ ను నిర్మించామన్నారు. సోమందేపల్లి కస్తూరి భా గాంధీ గురుకుల పాఠశాలకు అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు.ఇవేకాకుండామరెన్నోఅభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. పెనుకొండ పట్టణంలో రూ.120 కోట్లతో త్వరలో పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నామన్నారు.ఏనమ్మకంతోతననుగెలిపించారో అదే నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని మంత్రి సవిత స్పష్టం చేశారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా 150 మంది సీనియర్ నాయకులను,కార్యకర్తలను మంత్రి సవిత సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య,రాష్ట్రసగరకార్పోరేషన్‌డైరెక్టర్‌రంగేపల్లి వెంకటరమణ, పట్టణ కన్వీనర్ శ్రీరాములు, మండల కన్వీనర్ దండు ఈశ్వర ప్రసాద్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి,గుట్టూరు మాజీ సర్పంచ్ సూర్యనారాయణ,త్రివేంద్ర నాయుడు,బాబుల్ రెడ్డి,దూదేకుల మహబూబ్‌బాషా ,వడ్డి యల్లప్ప, పల్లవరాజు, బోయ రామకృష్ణ, ఆదిశేషు, నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డుపై మొరాయించిన 108...

### తోసి స్టార్ట్ చేసిన పోలీసులు,స్థానికులు



**నల్లచెరువు, మార్చి 29 మనంన్యూస్** : అత్యవసర సేవల పనితీరుపై ప్రశ్నలు రేకెత్తించే ఘటన నల్లచెరువు మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీస్‌స్టేషన్ ఎదుట ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడటంతో దంపతులు గాయపడ్డారు.గాయపడిన వారిని స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌లో ఎక్కించారు. అయితే అత్యవసర సమయంలో అంబులెన్స్ స్టార్ట్ కాకపోవడంతో బాధితులు, స్థానికులు ఇబ్బందులు పడ్డారు. కొంతసేపు వాహనం మొరాయించడంతో ఆందోళన నెలకొంది.ఈ సమయంలో నల్లచెరువు ఎస్సై మక్బూల్ బాషా, పోలీసు సిబ్బంది, స్థానికులు కలిసి అంబులెన్స్‌ను తోసి స్టార్ట్ చేయాల్సిన పరిస్థితి వచ్చింది.అనంతరం గాయపడిన దంపతులను ఆసుపత్రికి తరలించారు. అత్యవసర సేవలకే ఇలాంటి పరిస్థితి తలెత్తడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారులు స్పందించి 108 సేవల పనితీరును మెరుగుపరచాలని ప్రజలు కోరుతున్నారు.

## ముత్తు నీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి రూరల్ మార్చి 29 మనంన్యూస్** : కదిరి పట్టణం కుటాగుల్ల కు చెందిన మటన్ ఇబ్రహీం కుమారుడు బెంగుళూరులో అనుమానస్పదంగా మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదివారం వారి పార్థివ దేహాన్ని వారి స్వగృహానికి తీసుకువచ్చిన విషయం తెలియడంతో వెంటనే ఆ గ్రామాన్ని చేరుకొని పార్టీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు అనంతరం ఆ కుటుంబ సభ్యులకు పరామర్శించి ఓదార్చారు మీ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బత్తలపల్లిలో తెదేపా ఆవిర్భావ దినోత్సవం

**బత్తలపల్లి, మార్చి 29 మనంన్యూస్:** తెదేపా 44వ సంవత్సరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బత్తలపల్లిలో నాయకులు నిర్వహించారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయం ఆవరణంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి అనంతరం జెండ ఆవిష్కరించారు. మండలంలో సీనియర్ నాయకులను సత్కరించారు. క్లస్టర్ ఇంచార్జులు నెట్టెం రమణ, కాకర్ల సురేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, యూనిట్ ఇంచార్జ్ బత్తల మనోజ్, గోనుగుంట్లప్రవీణ్,ముళ్ళగురివెంకటేష్,బోయపాటిరాము, రంగా నాయుడు, ముత్తులూరి రామాంజి, నాగభూషణం, సూరి, చిట్రా నాగభూషణ, గోనుగుంట్ల పరేష్, పల్లపోతల శ్రీరాములు, బాసికొండ రవి, ప్రతాప్, ఎల్ ఎస్ శుభహాన్, అశ్వర్థ నారాయణ, బొజ్జప్ప, గోగుల రాజు, మాతంగి హరి, సాకే శ్రీనివాస్, కుంటాల రాము, అనంతయ్య, కుంటాల బాల, అప్పస్వామి, సదాశివా, మౌలా,మూళ్ళగురు గోపాల్,మాల్యావంతం బాబు, యర్రప్ప, సింగమనేని నాయుడు, చౌదరి, స్టోర్ సూరి, అవినేని సూరి, సాయి, ఉమ్మల చంద్రశేఖర్ , నారాయణస్వామి, బాలకృష్ణ, గౌతమ్, నల్లప్ప తిక్కయ్య, బాలా, చంద్రశేఖర్ గౌడ్, శంకర్, శీనా, శివ, గంగాధర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## వెంకటాంపల్లిలో టిడిపి ఆవిర్భావ వేడుకలు



**నార్పల మార్చి 29 మనంన్యూస్ :** మండలం పరిధిలోని వెంకటాంపల్లి సర్పంచ్ సోంపల్లి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, టిడిపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాయి. టిడిపి పథకాన్ని ఆవిష్కరించి అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి ఆవిర్భావంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నూతన రాజకీయ శకం ప్రారంభమైందని సర్పంచ్ సోంపల్లి లక్ష్మీదేవి తెలిపారు. టిడిపి ప్రభుత్వాలు పేదలు, బడుగు బలహీనవర్గాలు, మహిళల సంక్షేమం సాధికారత కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయని ఆమె తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సోంపల్లి సాయినాథ్ రెడ్డి, నాగప్రసాద్ నాయుడు, వేలూరు తిరుపతయ్య, వైస్ సర్పంచ్ మల్లి, విద్యా కమిటీ చైర్మన్ ఓబుళపతి, రామానాయుడు, వెంకట కృష్ణయ్య, భాష, రఫీ, పుల్లన్న, భీమన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సమయానికి పన్నులు చెల్లించండి మున్సిపల్ అధికారుల పిలుపు



**హిందూపురం మార్చి 29 (మనంన్యూస్) :** హిందూపురం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఆదేశాల మేరకు ఇంటి పన్ను వసూళ్ల కార్యక్రమం కొనసాగుతోంది. పట్టణంలోని మొత్తం 38 వార్డుల్లో భాగంగా ఈ వసూళ్లు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, సచివాలయ సిబ్బందితో కలిసి చౌడేశ్వరి కాలనీలో ఇంటింటికి వెళ్లి పన్ను వసూళ్లు నిర్వహించారు.ఈ సందర్భంగా శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధికి ఇంటి పన్నులు కీలకమని, ప్రజలు సమయానికి పన్నులు చెల్లించడం ద్వారా మున్సిపల్ సేవలు మెరుగుపడతాయని తెలిపారు. పన్ను చెల్లింపులో ప్రజలు మంచి సహకారం అందిస్తున్నారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇంకా పన్నులు చెల్లించని వారు వెంటనే చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ ఇర్ఫాన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లెల్లో పండుగ వాతావరణంలా తెదేపా ఆవిర్భావ దినోత్సవం



**గుడిబండ మార్చి 29 మనంన్యూస్ :** తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవాన్ని గుడిబండ మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఆ పార్టీ కార్యకర్తలు ఎంతో వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ నందమూరి తారకరామారావు ప్రతిమలకు ఆ పార్టీ నాయకులు పూలమాలలు వేసి పూజలు నిర్వహించి నివాళులర్పించారు. తదనంతరం మడకశిర నియోజకవర్గం లో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుణమాల తిప్పేస్వామిలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెదేపా పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవానికి ప్రతి గ్రామం నుండి నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఆనాడు నందమూరి తారక రామారావు 1982 మార్చి 29న తెదేపా పార్టీని స్థాపించి 8 నెలలకే అధికారంలోకి రావడం గమనార్హం. ఆ రోజుల్లోనే రాష్ట్ర ప్రజలకు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం పెట్టి ప్రజలమన్ననలుపొందారు.గుడిబండ మండలంలోని దాసరపల్లి గ్రామంలో తెదేపా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు.పార్టీలకతీతంగా కొందరు నాయకులు నందమూరి తారకరామా రావు పై ఉన్న అభిమానంతోఆయనప్రతిమలకు పూజలు నిర్వహించారు. పార్టీలతో పనిలేదని ఆనాడు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ఎంతో మంది ఆకలి తీర్చిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు చిత్తప్ప, నాగభూషణ్, నారాయణప్ప, పాండురంగప్ప, ఉంగర చిత్తప్ప, శివన్న, జయన్న ,ఫీల్డ్ అసిస్టెంట్ శివన్న ,వేమరాజు, లైటింగ్ కుమార్, బాలన్న ,లక్ష్మణ గోవిందప్ప పాల్గొన్నారు.



## శింగనమలలో 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### మండల కన్వీనర్ మారుతి నాయుడు

**సింగనమల మార్చి 29 మనం న్యూస్** : శింగనమల మండల కేంద్రంలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శిశీగనమల శాసన సభ్యురాలు బండారు శ్రావణశ్రీ ఆదేశానుసారం మండల పార్టీ కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. అనంతరం టీడీపీ జెండాను ఎగరవేసి, టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి మహా నాయకుడు ఎన్టీఆర్ గొప్ప సంకల్పంతో ఊపిరి పోసుకొని, తెలుగుప్రజలనాడీగా మారిన తెలుగుదేశం పార్టీలో కోటి మంది పైగా టీడీపీ కుటుంబ సభ్యులుగా చంద్రబాబు ,లోకేష్ సారధ్యంలో దేశంలో ఏ పార్టీకి లేనంత సభ్యత్వాలు ఉన్నాయి. భవిష్యత్తులో టీడీపీ పార్టీ దేశంలోనే పెద్ద పార్టీగా మారనుంది. 44 ఏళ్లుగా 4 దశాబ్దాలు పైగా భారత రాజకీయ చరిత్రలో ప్రభావితం చేస్తూ ఎన్టీఆర్,చంద్రబాబు ,లోకేష్ నాయకత్వంలో కచ్చి తంగా మరింత ముందుకు సాగుతుంది కొని యాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్య నిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి నాయి బ్రాహ్మణ డైరెక్టర్ ఆది నారాయణ ఆయకట్టు చైర్మన్ సత్యనారాయణ కోయగూర పెద్దన్న మాసుల చంద్రమోహన్ సి వెంకటేష్ నాగముని మాజీ ఎంపీటీసీ మునీంద్ర బ్యాల నాగేంద్ర ఎర్రిస్వామి డీలర్లు సత్తి శివ జడేజా శంకర్ పిల్లు మాసుల ప్రకాష్ సురేష్ సుధాకర్ మహేష్ తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## వైఎస్ఆర్సిపి కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి

**సింగనమల మార్చి 29 మనంన్యూస్ :** వైఎస్ఆర్సిపి కార్యకర్త ప్రతాప్ కుటుంబాన్ని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివరెడ్డి పరామర్శించారు.శింగణమల మండలం పోతురాజు కాలువ గ్రామానికి చెందిన వైస్సార్సీపీ కార్యకర్త చింతకాయల ప్రతాప్ బెంగళూరులో చికిత్స పొందుతూ మరణించాడు.విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివరెడ్డి, వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి మృతుని ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పమర్శించి భరోసా కల్పించారు.అనంతరం పావని హాస్పిటల్ అధినేత గుత్తా రవీంద్ర తండ్రి మాజీ సర్పంచ్ నరసయ్య అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న వైస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై కోఆర్డినేటర్ ఆలూరు సాంబ శివారెడ్డి , సింగణమల మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బొమ్మన శ్రీరామిరెడ్డి , వైస్సార్సీపీ నేతలతో కలిసి శింగణమల మండలం నయనవారిపల్లి గ్రామంలోని నరసయ్య భౌతికకాయానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.నరసయ్య పవిత్రఆత్మకుశాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామ్ రెడ్డి బొమ్మన భాస్కర్ రెడ్డిశెట్టిపల్లి నరసింహారెడ్డి వీరాంజనేయులుబాలిరెడ్డిశ్రీకాంత్‌రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

